

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 8 | డిసెంబర్ | 2025 | పేజీలు : 19




## ప్రజా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధే

# కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉంది

### రంగాపూర్, బీరెల్లి ,కాటాపూర్ ,మేడారం గ్రామాలలో మంత్రి సీతక్క ప్రచారం


తాడ్వాయి డిసెంబర్ 07మేజర్ న్యూస్ సూర్య: గ్రామ అభివృద్ధి,సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని,గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వంగరి అనసూయ, సదానందం, కాటాపురం అభ్యర్థి మహమ్మద్ ఖలీల్, మేడారం అభ్యర్థి భారతి ,వెంకన్న, రంగాపురం అభ్యర్థి ఇర్ప సూర్యనారాయణ,గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమవు తుందని గ్రామీణ అభివృద్ధి ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా అదివారం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని గ్రామం అభివృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో ఇంకా మూడు ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి

మిగతా 2లో..

# మేడారంలో సండే సందడి

### భక్తులతో కిటకిటలాడిన అమ్మవారి గద్దెలు

### ఇబ్బందులు పడ్డ భక్తులు... పట్టించుకోని అధికారులు



తాడ్వాయి డిసెంబర్ 7మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతూ మొక్కులు తీర్చుకుంటున్నారు. ఆది వారం సెలవు దినం కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు మేడారం చేరుకొని అమ్మ వార్లకు ఆదివాసి ఆచార సంప్రదాయాల ప్రకారం మొక్కులు చెల్లించుకుని కానుకలు చెల్లించుకున్నారు. మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులతో భక్తులు అనేక ఇబ్బందులకు గురయ్యారు

మిగతా 2లో..

## కోటగుళ్లలో ఘనంగా ఆరుద్ర నక్షత్ర పూజలు

### భారీగా తరలివచ్చిన భక్తులు స్వామి వారికి ప్రత్యేక అలంకరణ



3లో

## రెండో విడత మండలాల్లో ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో రెండో విడత మండలాల్లో రాండమైజేషన్, ఎన్నికల నిర్వహణపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



6లో



8లో

## ఓటు హక్కు ప్రజాస్వామ్య పునాది


### ఓటరు గా నమోదు అయిన ప్రతి ఒక్కరు ఓటు వేయాలి

### పోస్టల్ బ్యాలట్ కోసం ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## కోటగుళ్లలో సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాజు ప్రత్యేక పూజలు





గణపురం రూరల్ డిసెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం ఆరుద్ర నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జ ఎ.నాగరాజు స్వామివారికి



ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి అభిషేకం అర్చన నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఉన్నారు.

## కోటగుళ్లలో ఘనంగా ఆరుద్ర నక్షత్ర పూజలు

### భారీగా తరలివచ్చిన భక్తులు స్వామి వారికి ప్రత్యేక అలంకరణ





గణపురం రూరల్ డిసెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాం చిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో మహా రుద్రుని జన్మ నక్షత్రం ఆరుద్ర పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో ప్రత్యే కంగా అలంకరిం చారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# మేడారంలో సండే సందడి

మొదటి పేజీ తరువాయి..

మేడారంలో వై జంక్షన్ నుంచి ఆర్టిసి బస్టాండ్ వరకు డబల్ రోడ్ల నిర్మాణం పనులు జరుగుతున్నాయి. పనులు జరుగుతున్నాయని కూడా సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు నాన తంటలు పడ్డారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు మేడారం చేరుకొని అనేక ఇక్కట్లకు గురయ్యారు.ఒకవైపు రోడ్ల నిర్మాణం పనులు, మరోవైపు దుమ్ము దూళి తో పాటు ఆయా ప్రాంతాల





నుంచి వచ్చిన భక్తులు అమ్మవార్లను దర్శించుకునేందుకు అష్ట కష్టాలు పడ్డారు.అధికారులు దీనిపై భక్తులకు అనుకూలంగా సూచనలు చేయకపోవడంతో ఇలాంటి పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి భక్తులకు రాకపోకలకు అంతరాయం కలగకుండా అమ్మవార్ల గద్దెలను సునాయాసంగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుతున్నారు.

# ప్రజా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

మొదటి పేజీ తరువాయి..

చేసుకుందామని తెలిపారు. గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు.ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబందించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు.సన్నాలకు రూ 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ





ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు రావాలన్నా, సిసి రోడ్లు నిర్మాణం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే వంగరి అనసూయ, సదానందం ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,మండల అధ్యక్షులు దేవేందర్ ముదిరాజ్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లచ్చు పటేల్ , పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ పులి సంపత్,మాజీ పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ పాక సాంబయ్య, మాజీ సర్పంచ్ సునీల్ దొర, మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు రవీందర్, గౌరవ అధ్యక్షులు అనంతరెడ్డి,మంకిడి ప్రశాంత్ నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# రాఘవపూర్ గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

### మాజీఉపముఖ్య మంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 07,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంగుల మహేశ్వర్ రెడ్డిని గెలిపించాని కోరుతూ ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 29కోట్లతో గండి రామారం రిజర్వాయర్ నుండి కెనాల్ నిర్మాణం పూర్తి చేసి రాఘవపూర్ బానాజీ చెరువు, ఊర చెరువు నింపి మత్తడి పోయించి పంట పొలాలకు సాగు నీరు అందించినట్లు తెలిపారు. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో రాఘవపూర్ లో ఎస్సి కాలనీ, బిసి కాలనీ లను ఏర్పాటు చేసి 170ఇల్లు ఇచ్చినట్లు తెలిపారు. రాఘవపూర్ గ్రామంలో అభివృద్ధి జరిగింది అంటే కడియం శ్రీహరి ద్వారానే జరిగిందని అన్నారు. ఇంకా చేయాల్సిన అభివృద్ధి చాలా ఉందని ఆ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంగుల మహేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గతంలో ఎమ్మెల్యే పనిచేసిన వ్యక్తి పనులు, పదవులు, పథకాలు అమ్ముకున్నారని తాను నీతి నిజాయితీతో పని చేస్తానని తెలిపారు. రాఘవాపూర్ లో ఎస్సి కాలనీమీదుగా మీదికొండ వరకు బిటీ రోడ్డు కావాలన్న, సర్వీస్ రోడ్డు కావాలన్నా, సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్లు, ఇందిరమ్మ ఇల్లు కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గంగుల మహేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఇతర పార్టీల అభ్యర్థులకు ఓటు వేస్తే వారు



తనను,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిధులు అడగలేరని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరిన్ని నిధులు తీసుకువచ్చిగ్రామాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చునని తెలియజేశారు.గ్రామ ప్రజలు నిధులు తీసుకువచ్చి పని చేసే వారిని మాత్రమే గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసాని బొందయ్య,పవన్,కందుల గట్టయ్య, బత్తిని దశరథం, కుక్కల రాజు,కందుల శ్రీనివాస్, సర్పంచ్ అభ్యర్థి, వార్డు అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

### కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాలోత్ నవరాం నాయక్

మహ ముత్తారం డిసెంబర్ 7 (మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహమ్మద్ తుర్ మండలంలోని బోర్లగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చేను సమ్మక్క కుటుంబాన్ని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనుబాబు గార్ల ఆద్వర్యంలో అన్ని విధాల ఆదుకుంటామని ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాలోత్ నవరాం నాయక్ డిసిసి సభ్యులు తూటి భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకుడు సదాటి సుగునాకర్ రావు, లతో కలిసి ఆదివారం కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ బోర్ల గూడెం గ్రామం సోషల్ మీడియా ఇంచార్జ్ చిన్నపెల్ల రాకేష్ అమ్మమ్మ చేను సమ్మక్క మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోట అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వావిళ్ళ పాపయ్య, సింగిల్ విండో డైరెక్టర్ సాంబశివరెడ్డి, సీనియర్ నాయకుడు పరిషవేణ సమ్మయ్య, యూత్ నాయకుడు పులియాల సంజీవ్, ఎస్సీ సెల్



నాయకుడు సకినాల రవి, గుండాల మహేందర్,మరియు మోడెం నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుల గెలుపు కోసం
# ఒకటైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ ప్రచారం

### రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఏకమైన మూడు పార్టీలు
### చల్వాయి గ్రామ పంచాయతీ ఎన్నికలలో అరుదైన సన్నివేశం

గోవిందరావుపేట, డిసెంబర్ 7 (మేజర్ న్యూస్ సూర్య): రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఎవరు ఉండరు. ఇది చరిత్రలో ఎన్నోసార్లు రుజువైంది. కాగా ఈ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు మూడు కలిసి ప్రచారం చేయడం అరుదైన దృశ్యంగా చెప్పవచ్చు. వివరాల్లోకి వెళితే డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ తన సొంత గ్రామమైన చల్వాయి గ్రామంలో పంచాయతీ ఎన్నికలను ఏకగ్రీవంగా చేసేందుకు ఎంతో





కృషి చేశారు. ఈ క్రమంలో గ్రామంలో 14 వార్డులు ఉండగా సర్పంచ్ స్థానంతో పాటు 11 స్థానాలను పోటీ లేకుండా ఏకగ్రీవం చేశారు. అయితే ఒకటి, పది, పదకొండు ఈ మూడు వార్డులలో ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉండగా గ్రామంలో ఏకతాటి పైకి తెచ్చి ఉమ్మడి పార్టీల అభ్యర్థులను బలపరిచినప్పటికీ కొంతమంది ఇండిపెండెంట్ లు పోటీలో ఉండడంతో మూడు వార్డులకు ఎన్నికలు అనివార్యమయ్యాయి. ఈ క్రమంలో తాము బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకునేందుకు గ్రామంలోని మూడు పార్టీల నేతలు ఏకమై ప్రచారం చేపట్టారు. ఏది ఏమైనా మూడు పార్టీలు కలిసి ప్రచారం చేయడం అరుదైన ఘటనగానే చెప్పుకోవచ్చు.



# అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

### యువ సర్పంచ్ అభ్యర్థి నల్ల తీగల శ్రీకాంత్
### డబ్బుల సంచులతో గెలవాలని చూసేవారికి బుద్ధి చెప్పండి
### గ్రామపంచాయతీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులే అధికం
### ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి



జఫర్ ఘడ్, డిసెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: తిడుగు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామ యువ సర్పంచ్ అభ్యర్థి నల్ల తీగల శ్రీకాంత్ అన్నారు. ఆదివారం గ్రామంలో గ్రామస్తులతో కలిసి భారీ ర్యాలీతో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులే అధికంగా వస్తాయని వాటితో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు ఎలాంటి దోపిడీదారుల ప్రలోభాలకు లొంగకుండా తనను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన తెలిపారు. కొందరు డబ్బులు సంచులతో వచ్చి ఓటును కొనుక్కోవడానికి చూస్తున్నారని ఆరోపించారు. డబ్బులు ఎవరిచ్చినా తీసుకొని నిజాయితీగా పనిచేసే అభ్యర్థికే ఓటు వేయాలని ఆయన కోరారు. తనపై నమ్మకంతో తన బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# డబ్బు మద్యానికి లొంగకుండ ఓటేయ్యాలి

### ఆర్టీఐ నాయకులు వెంకటేశ్వర్లు గౌడ్,
### చింతల కుమార్ యాదవ్




మల్హర్ డిసెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య : ప్రజాస్వామ్యంలో ఎవరు,ఎవరికైనా ఓటు వేసే హక్కు ఉందని,గ్రామాల్లో నివసించే వారు అలాంటి ఓటును ఓ మంచి నాయకులకు వేస్తే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని, ఓటును డబ్బుకు అమ్ముకోకుండా నిజాయితీగా వేసి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని యైనైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,కాటారం డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ లు పిలుపునిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడారు గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం దారి తప్పిందని,ఎన్నికల్లో గెలవాలన్నా ఉద్దేశంతో మంచిని మరిచి ఓటర్లను తమ వైపునకు తిప్పుకునేం దుకు ఇప్పటి నుంచే పడరాని పాట్లు పడుతున్నారని తెలిపారు.ఇలాంటి అంశాలపై అధికారులు ఓటర్లను చైతన్య పర్చి నోటుకు ఓటును అమ్ముకుంటే జరిగే పరిణామాలపై ఓటర్లకు వివరిస్తే మంచి నాయకునికి ఓటు వేసే అవకాశం ఉందన్నారు.ఆ దిశగా అధికారులు యువతకు అవగాహన సదస్సులు నిర్వహించి వారిలో చైతన్యం తీసుకొస్తే భావితరాలకు మార్గం చూపిన వారుగా నిలిచిపోతారన్నారు. ఓటుహక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని,ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేయాలని.ఓటు మనతో పాటు మన గ్రామాన్ని అభివృద్ధి చేసే ఒక వజ్రాయుధం లాంటిదన్నారు.



## జిల్లా సైన్స్ ఫెయిర్ లో ఫ్రోబెల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

### మొదటి తృతీయ బహుమతులు సాధించిన విద్యార్థినిలు

గణపురం రూరల్, డిసెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ఫ్రోబెల్ఉన్నత పాఠశాల విద్యార్థినిలు జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పి వైశాలి పి దీక్ష సీనియర్ విభాగంలో మొదటి బహుమతిని బి రుతిక చౌహన్, ఈ సాన్విత లుతృతీయ బహుమతిని గెలుచుకున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో గెలుపొందిన విద్యార్థినిలకు జిల్లా విద్యాధికారి ఎం రాజేందర్ బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసి విద్యార్థినిలను అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థినిలు సైన్స్ ఫెయిర్ లో పాల్గొనడం వల్ల శాస్త్రీయ దృష్టి కోణం పెరుగుతుందని ప్రయోగాలు చేయడం ద్వారా ప్రాక్టికల్ పరిజ్ఞానం పెరుగుతుందని కొత్త ఆలోచనలు అభివృద్ధి చేసుకునే అవకాశం లభిస్తుందని ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి వేదికగా నిలుస్తుందని అన్నారు పోటీ భావన ఆత్మవిశ్వాసం పెరుగుతాయని శాస్త్రం పై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు గెలుపొందిన విద్యార్థినిలను పాఠశాల కరస్పాండెంట్ పబ్బ శివశంకర్ గౌడ్ పాఠశాల డైరెక్టర్లు ల్యాదల్లయాదగిరి గౌడ్ సుంకరి జగన్ రెడ్డి లు అభినందించారు.



# కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రవి ని అధిక మెజారిటీతో గెలిపించాలి

### డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్



తొర్రూరు డివిజన్ డిసెంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రు నాయక్ అన్నారు. దంతాలపల్లి మండలం వేములపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గుమ్మడవెల్లి రవిపోటీ చేయగా ప్రచార కార్యక్రమంలో డోర్నకల్ శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొనగా గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి కోలాటాలతో డప్పుల వాయిద్యాలతో స్వాగతం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోటి అభివృద్ధి సాధ్యమని ప్రతిపక్ష పార్టీలకు ఓటు వేయడం వల్ల ఏ విధమైన లాభం లేదని గ్రామాల్లో



కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, వార్డు మెంబర్ లను గెలిపించుకోవాలని, వారి ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి చేస్తుందని అందరికీ ఇందిరమ్మ ఇళ్లను కూడా ఇస్తుందని, టిఆర్ఎస్ పార్టీ చెప్పే మాయ మాటలను నమ్మవద్దని ప్రజలకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండ గాని సైదులు, దడిగల రాజేష్ రెడ్డి, గుమ్మడవెల్లి పర్శయ్య, మల్లారెడ్డి,ప్రవీణ్, గుమ్మడవెల్లి సతీష్, ప్రసన్న వార్డు మెంబర్లు, గ్రామీణ ప్రజలు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రి తరలింపుపై ప్రజల ఆగ్రహం

### ఎమ్మెల్యే నాగరాజు వాఖ్యలపై ఆందోళన

వర్ధన్నపేట డిసెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఇతర ప్రాంతంలో నిర్మాణం చేస్తామని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వాఖ్యలు చేయడం సరైంది కాదని ఎమ్మెల్యే స్థాయిలో ఉండి పుటకో రకంగా మాట్లాడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వ ఆసుపత్రి సాధన సమితి నాయకులు గాడివెల్లి రాజేశ్వర్, మహ్మద్ అఫ్సర్, సిలువేరు కుమారస్వామి, సమ్మెట శ్రీనివాస్, కొండేటి సత్యం, తుమ్మల యాకయ్యలు విమర్శించారు. పంచాయతీ ఎన్నికల ప్రచారంలో వివిధ గ్రామాలలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఉప్పరపల్లిలోనే ఆసుపత్రిని నిర్మాణం చేస్తామని వాఖ్యలు చేయడంతో సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం భారతీయ నాటక కళా సమితి ఆవరణంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే వాఖ్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి 125 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిందని, నిజాం కాలం నాటి నుండి చుట్టు 92 గ్రామాల ప్రజలకు సేవలు అందించిన ఘన చరిత్ర ఉందన్నారు. 1896లో నిజాం పరిపాలనా కాలం లో చేర్యాల, పరకాలతో పాటు వర్ధన్నపేట తాలూకా కేంద్రంలో మెడికల్ డిస్పెన్సరీ ఏర్పాటైంది. 1897లో ఆసుపత్రికి అనుబందంగా పోస్టుమార్టం సెం టర్ ఏర్పాటు చేశారన్నారు. 1934లో ఆస్పత్రికి శాశ్వత బిల్డింగ్ వచ్చిందని 1961లో పురుషులకు ప్రత్యేక వార్డు





ఏర్పాటు. 1966-67లో ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రాం అందుబాటులోకి వచ్చిందన్నారు. అప్పటి నుండి చూట్టు పక్కాల మండలాలోని ప్రజలకు సైతం వైద్య సేవలు అందిస్తు వస్తుందన్నారు. అనంతరం పాత ఆసుపత్రి భవనం శిథిలవస్థకు చేరడంతో కొత్త బిల్డింగ్ కట్టించి 30 పడకల ఆసుపత్రిగా మార్చి పరిసర గ్రామాల ప్రజలకు నిత్యం 24గంటల వైద్య సేవలు అందిస్తుందన్నారు. 2023లోనే 30 పడకల నుండి 100పడకల ఆసుపత్రిగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆధ్వర్యంలో నాటి వైద్యశాఖ మంత్రి హరిష్ రావు కలెక్టర్ జివో ఆర్జి నం 445 ద్వారా రూ.26 కోట్ల రూపాయల నిధుల విడుదలకు పరిపాలనఅనువతులు మంజూరు చేసి పనులకు శంకుస్థాపన చేశారన్నారు. అనతి కాలంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారడంతో నిర్మాణ పనులలో జాప్యం జరిగిందన్నారు. ఇటివల కాలంలో ఇప్పటి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎంతో ఘన చరిత్ర కలిగి ఆసుపత్రిని ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు వద్ద నిర్మిసా మని భూమి పూజ చేయడం వర్ధన్నపేట పట్టణ ప్రజలలో ఆందోళన కలిగించిందన్నారు వెంటనే గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్లి కలిసి ఆసుపత్రిని తరలించవద్దని కోరడంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నాగరాజు ఎన్నికల ప్రచారంలో ఉప్పరపల్లి క్రాస్ వద్దనే అసుపత్రిని నిర్మిస్తామని కుండబద్దలు కొట్టినట్లు ప్రకటనలు చేయడంతో వర్ధన్నపేట ప్రజలలో ఒకింత ఆందోళన, ఆగ్రహాన్ని తపిస్తుందన్నారు. ఎమ్మెల్యే ఇలా రోజుకో తీరు మాట్లాడం సరికాదని వర్ధన్నపేట నుండి ఆసుపత్రి తరలిస్తామంటే ఉరుకునేది లేదని ఈ నెల 11వరుకు పంచాయతీ ఎన్నికలు ముగియగానే 12వ తేది నుండి ఆందోళన సుధీర్గ పోరాటం చేస్తామన్నారు. ధర్నాలు, రాస్తారోకోలు, నిరహర దీక్షలు చేసైనా 100 పడకల ఆసుపత్రి వర్ధన్నపేటలోనే కోనసాగేలా చూసుకుంటామన్నారు. ఇప్పటికే రెసిడెన్షియల్ పాఠశాలలు, మార్కెట్ యార్డులును వర్ధన్నపేటలో ఏర్పాటు చేయకుండా ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసి తమ ప్రాంత అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని ఇప్పుడు 100పడకల ఆసుపత్రిని కూడా తరలిస్తామంటే ఉరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్, నాయకులు పులి శ్రీనివాస్, నాగెల్లి సురేష్, ఆరెల్లి నాగర్జున, కేబి రంజాన్, కొండేటి మహేందర్, కందుగుల నర్సయ్య, సంజీవరావు, తిరుపతి సురేష్, కొండేటి అనిల్, కంజర్ల మహేష్, ఆరేల్లి సతీష్, బాల్యే విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

**గణపురం రూరల్ , డిసెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య:** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటామని తొలిసారి పోటీ చేస్తున్న తమను సర్పంచ్ గా ఎన్నుకోవాలని కాంగ్రెస్ పార్టీ బలపరి చిన సర్పంచ్ అభ్యర్థిని కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపురం మండల కేంద్రంలోని పోచమ్మ రేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీ దక్షిణ ముఖ ఆంజనేయస్వామి దేవాలయాలను



తెలిపారు. తమను భారీ మెజారిటీతో గెలిపిస్తే మండల కేంద్రంలో కోతుల బెడద లేకుండా చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. గ్రామంలో అంతర్గత రోడ్లు తాగునీటి సౌకర్యం

# ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకుంటాం

నిర్మిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో గణపురం మండల కేంద్రంలో రూ. కోటితో దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయం 50 లక్షలతో రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం నిర్మిస్తామని అన్నారు. అదేవిధంగా పోచమ్మ తల్లి, పెద్దమ్మ తల్లి, దేవాలయాలతో పాటు అన్ని కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తామని రాధిక శ్రీనివాస్













కల్పించడంతోపాటు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తమను ఆశీర్వదించాలని సర్పంచిగా అవకాశం కల్పించాలని కట్కూరి రాధిక శ్రీనివాస్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి గెలుపే లక్ష్యంగా ముందడుగు వేయాలని వారన్నారు. అన్ని పార్టీలకన్నా ప్రచారంలో దూసుకుపోతున్న రాధిక శ్రీనివాస్ ల వెంట నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.



- గణపురం గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతాం
- పోచమ్మ,రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాలను నిర్మిస్తాం
- రూ. కోటితో దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణం
- భారీ మెజారిటీతో గెలిపిస్తే గణపురంలో కోతుల సమస్యను పరిష్కరిస్తాం
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో అభివృద్ధి చేస్తాం
- గణపురం సర్పంచ్ గా ఆదరించి ఆశీర్వదించండి
- కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని కట్కూరి రాధిక శ్రీనివాస్
- ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న రాధిక శ్రీనివాస్
- ఉత్సాహంగా పాల్గొంటున్న నాయకులు కార్యకర్తలు



# సర్పంచ్ అధికారాలు, విధులేంటో తెలుసా?



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 7 సూర్య మెజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం లో గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. తొలివిడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఉదయం, సాయంత్రం అనే తేడా లేకుండా పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి అనుచరులు.. వీధుల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. పంచాయతీ రాజ్ చట్టం సర్పంచ్ల అధికారాలతో పాటు వారు నిర్వర్తించాల్సిన బాధ్యతలను స్పష్టంగా నిర్వచించింద. విధి నిర్వహణలో సర్పంచ్లకు విశేష అధికారాలు కట్టబెట్టింది. ఆ కారణంగా కోర్టులో కేసులు వేసేందుకు వీల్లేకుండా రక్షణ సైతం కల్పించింది. ఇవి చేయాల్సిందే. సామూహిక మరుగుదొడ్ల ఏర్పాటు, బావుల మరమ్మతులు, పూడికతీత, జనన, మరణాల నమోదు. వ్యాధుల నివారణకు చర్యలు, శ్మశానవాటికల నిర్వహణ, అనాథ శవాల దహన సంస్కా రాలు.పశువుల దొడ్ల ఏర్పాటు, ధర్మశాలలు, అతిథి గృహాల నిర్మాణం, నిర్వహణ.రహదారుల వెంట మొక్కల పెంపకం, విద్య, ఆరోగ్య, విద్యాభివృద్ధి, వైద్యశాల, ఆటస్థలాల నిర్వహణ.పంచాయతీ భవనాల నిర్మాణం, మరమ్మతులు, పంచాయతీ రోడ్లు, కల్వర్టులు నిర్వహణ.మురుగు కాల్వల నిర్మాణం, మరమ్మతులు, వీధులు శుభ్రం చేయించడం, వీధి దీపాల ఏర్పాటు, వాటి నిర్వహణ.గ్రామ స్థాయి గ్రంథాలయాల ఏర్పాటు, వ్యవసాయ విధానాల మెరుగుపై ప్రచార కార్యక్రమాల నిర్వహణసహకార వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, జాతరలు నిర్వహణ.ప్రకృతి వైపరీత్యాల్లో సాయం, కుల, మత వివక్ష లేకుండా జీవనం గడిపేలా గ్రామస్థులను ప్రోత్సహించడం.అధికారాలివే.ప్రజాప్రయోజనాల దృష్ట్యా గ్రామం లో ఏ పనినైనా వెంటనే చేపట్టే అధికారం సర్పంచులకు ఉంటుంది. పంచాయతీల నిర్వహణ అధికారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి.పంచాయతీ దస్త్రాల పరిశీలన, తనిఖీ అధికారం, గ్రామ పరిధికి సంబంధించిన ఏ సమాచారాన్నైనా తెప్పించుకోవచ్చు.ఈవో, పంచాయతీ కార్యదర్శి తదితర సిబ్బంది కార్యకలాపాలపై సర్పంచ్ ఆజమాయిషీ ఖాళీఅయిన ఉప సర్పంచ్ ఎన్నికలను నిర్వహించే బాధ్యత కూడా సర్పంచ్కే ఉంటుంది.పంచాయతీ నిధుల డ్రా, పారిశుధ్య పనుల కేటాయింపు. మైనర్ పంచాయతీల్లో రూ.1 లక్ష, మేజర్ పంచాయతీల్లో రూ.2 లక్షల విలువైన పనులకు పాలనాపరమైన అనుమతుల మంజూరు.

## కొత్తపల్లిలో ప్రచారంలో దూసుకుపోతున్న

# ముక్కెర స్వరూపరవి యాదవ్



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 07,మేజర్ న్యూస్(సూర్య): గ్రామాభివృద్ధికి నేను సైతం అంటూ స్టేషన్ ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ముక్కెర స్వరూప రవి యాదవ్ ప్రచారంలో దూసుకు పోతున్నారు.ఈ సందర్భంగా ఆదివారం గ్రామంలోని వాడ వాడలో తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను గెలిపిస్తే గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. వీధిదీపాల సమస్య లేకుండా చేస్తానని,అంతర్గత సీసీ రోడ్లు ,డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపడుతానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా మూడు సంవత్సరాలు అధికారంలో ఉంటుందని కావున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినైన తనను గెలిపిస్తే సీఎం రేవంత్ రెడ్డి, స్థానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో మరిన్ని నిధులు తీసువచ్చి గ్రామాభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి తన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే వారి రుణం తీర్చుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గోవిందు రాజయ్య,నాయకులు బూరు నరేందర్,చౌకత్ అలీ, ,మీర్జా అఫ్జల్ బేగ్,పులిగిల్ల గట్టయ్య, ఒంటెల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నిర్భయంగా ఓటు హక్కును

# వినియోగించుకోవాలి

## వర్ధన్నపేట ఏసిపి నరసయ్య

జఫర్ ఘడ్ డిసెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లందరూ తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని వర్ధన్నపేట ఏసీపీ రవికుమార్ అన్నారు. శాంతియుత వాతావరణంలో పోలింగ్ నిర్వహిం చ డమే పోలీసుల లక్ష్యమని, అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సాయంత్రం ఎస్సై బత్తిని రాంబాబు ఆధ్వర్యంలో గ్రామస్తులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రజలల్లో పోలీ సులపై నమ్మకం పెపొందించడం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే లా తోడ్పాటు నందించాలని ప్రజలను కోరారు. ఎన్నిక ల సమయంలో గొడవలకు దిగినవారిపై కేసులు న మోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తన నియ మావళిని తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల్లో అక్రమా లు డబ్బుల పంపిణీ, బెదిరింపులు, ఓటర్లపై ఒత్తిడి లాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమాల్లో వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓబులాపురం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

# సర్పంచ్ అభ్యర్థి గబ్బెట కొమురయ్య

జఫర్ ఘడ్, డిసెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: ఓబులాపురం గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఓబులాపురం బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గబ్బెట కొమురయ్య అన్నారు. ఆదివారం మా గ్రామంలోని ఇంటి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధి చేశారని తనకు అవకాశం ఇస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గబ్బెట బుచ్చయ్య, జనార్ధన్, గబ్బెట శివయ్య, టిఆర్ఎస్ గ్రామ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రెండో విడత మండలాల్లో ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో రెండో విడత మండలాల్లో రాండమైజేషన్, ఎన్నికల నిర్వహణపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

హనుమకొండ, డిసెంబర్ 7, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లాలో రెండో విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే ఐదు మండలాలకు ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో జిల్లాలో రెండో విడత మండలాల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసిన అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో రెండో విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే ఐదు మండలాలైన ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్ లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. రెండో విడత ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు(పీవో- ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ) 789, ఇతర పోలింగ్ అధికారులు (ఓపివో )1154లను ఆయా మండలాలకు కేటాయించినట్లు తెలిపారు. రెండో విడత మండలాలకు 1943మంది పీవో, ఓపివోలను కేటాయించగా, పోలింగ్ సిబ్బందికి భోజన వసతి కల్పించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికలలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా బాధ్యతలు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే మొదటి విడత, రెండో విడత మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ కలెక్టర్ కు వివరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకరాజు



గణపురం రూరల్, డిసెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,శివాలయ కమిటీ వైస్ చేర్మెన్ జెట్టి,కనకరాజు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. భూపాలపల్లి, జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షురాలు,గండ్ర,జ్యోతి మాజీ ఎమ్మెల్యే గండ్ర. వెంకటరమణ రెడ్డిల ఆదేశాలతో చెల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ నడిపెల్లి.మధుసుధన్ రావు,మాజీ ఎంపీటీసీ, చెన్నూరి.రమాదేవి మదూకర్ ల ఆధ్వర్యం లో గ్రామ శాఖ అధ్యక్షులు అల్లూరి.శ్రీనివాస్ అధ్యక్షతన సుమారు 30,మందితో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన జెట్టి.కనకరాజు, కనకరాజు కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామదాసు.రాజు అరె,సంబ్బారెడ్డి, కోల.రవీందర్ చిట్టీ,శంకర్,మాజీ ఉపసర్పంచ్.రజియా, వార్డు సభ్యులు అంజాద్ పాష్, పార్టీ మండలం యూత్ అధ్యక్షులు మోతుకూరి.పవన్, మాజీ మండలం యూత్ అధ్యక్షులు షిటి.కృష్ణ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన గణపురం

**నేత్రపర్వంగా 18వ మెట్టు**

**నారి కేల మహా దివ్య పడిపూజ**

**భారీగా తరలివచ్చిన భక్తజనం**

**మహా పడిపూజ సందర్భంగా అన్న ప్రసాద వితరణ**

**పూజల్లో పాల్గొన్న మండలి విపక్ష నేత సిరికొండ,**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర**



గణపురం, డిసెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య:ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప అనే శరణు ఘోషలతో గణపురం మండల కేంద్రం మార్మోగిపోయింది. ఆదివారంగణపురం మండల కేంద్రంలో శ్రీ శ్రీ పద్మనాభ గురుస్వామి చేతుల మీదుగా యామ సుధీర్ నారికేల గురు స్వామి₹18 వ మెట్టు నారి కేల మహా దివ్య పడిపూజ స్థానిక ఉన్నత





పాఠశాల ప్రాంగణంలో నేత్రపర్వంగా జరిగింది. మండలంలోని అయ్యప్ప మాలధారణ భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నారికేల మహా దివ్య పడిపూజను తిలకించేందుకు వచ్చిన భక్తులతో పాఠశాల ప్రాంగణం కిక్కిరిసిపోయింది. మహా దివ్య పడిపూజ సందర్భంగా అయ్యప్ప మాలధారణ భక్తులు నృత్యాలు చేస్తూ తన్మయత్వం పొందారు. పూజా కార్యక్రమాల్లో మండలి విపక్ష నేత సిరికొండ మధుసూదన చారి, భూపాలపల్లి ఎమ్మెల్యే



గండ్ర సత్యనారాయణ రావు లు పాల్గొనగా కార్యక్రమ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం మహా అన్నప్రాసద కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శిల్పా వినయ్ దంపతుల సేవలు జిల్లాకు అవసరం

**బిజెపి నుండి బీఆర్ఎస్ లో చేరిన వినయ్**


**దంపతులను అభినందించిన ఏనుగు రాకేష్ రెడ్డి,**

**రెడ్ కో మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి**

**అంబటి వినయ్ దంపతుల చేరికతో జిల్లాలో**

**బిఆర్ఎస్ కు మరింత బలం**

గోవిందరావుపేట, డిసెంబర్ 7 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లాలోని చల్వాయి గ్రామానికి చెందిన కాసు శిల్ప అంబటి వినయ్ దంపతులు బిజెపి పార్టీలో నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరగా వీరిని బి ఆర్ ఎస్ నేతలు ఏనుగు రాకేష్ రెడ్డి, రెడ్ కో మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి అభినందించారు. ఆదివారం గోవిందరావుపేట మండల నాయకులు, బిఆర్ఎస్ నేతలతో కలిసి శిల్ప వినయ్ ఏనుగు రాకేష్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా సీతారాముల వారి చిత్రపటాన్ని శిల్పా వినయ్ దంపతులు రాకేష్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా రాకేష్



రెడ్డి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీకి శిల్పా వినయ్ దంపతుల సేవలు గోవిందరావుపేట మండలానికి, ములుగు జిల్లా వ్యాప్తంగా చాలా అవసరం ఉందని, రాబోయే రోజులలో ములుగు జిల్లాలో ఎగరబోయే జెండా గులాబీ జెండా అని ఇప్పటినుండే పార్టీ బలోపేతం చేస్తూ బడుగు బలహీన వర్గాలకు వినయ్ దంపతులు అండగా ఉండాలని అన్నారు. వీరి రాకతో ములుగు జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం శిల్ప వినయ్ దంపతులు మాట్లాడుతూ ములుగు జిల్లా గోవిందరావుపేట మండల ప్రజలకు సేవ చేసుకునే అవకాశం మాకు ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ గాంధీ తెలంగాణ ప్రజలందరికీ బాపుగా పిలుచుకునే కేసీఆర్ కి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి, ఈ జిల్లా మాజీ ఇన్చార్జి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి, హరీష్ రావుకి మా రాజకీయ గురువు స్వర్గీయ మాజీ మంత్రి అజ్మీర చందులాల్ కి మా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నరసింహా నాయక్, నాం పూర్ణచందర్, భూరెడ్డి మధు, రేండ్ల శ్రీనివాస్, గోద కనకయ్య పాల్గొన్నారు.



## నగరంపల్లి ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**సర్పంచ్ గా ఆశీర్వదించండి**

**సర్పంచ్ అభ్యర్థిని కొడారి హైమావతి**

**ధనుంజయ్ యాదవ్**

**కొనసాగుతున్న ఇంటింటి ప్రచారం**





గణపురం రూరల్ డిసెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: సర్పంచ్ గా గెలిపించి ఆశీర్వదిస్తే నగరంపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని కొడారి హైమావతి ధనుంజయ యాదవ్ అన్నారు. ఆదివారం నగరంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొండపల్లి మాధవపల్లి నగరంపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పేదింటి ఆడబిడ్డలకు పెళ్లి కానుకగా రూ. 5 వేలు అందిస్తామని అదేవిధంగా మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మిస్తామని అన్నారు. లైబ్రరీ నిర్మాణం గ్రామంలో ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబానికి 5 వేలు వైకుంఠ రథం ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఓటర్లు తమను సర్పంచిగా ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మేడారం జాతర బందోబస్త్ కి వచ్చే సిబ్బందికి తగిన వసతులు కల్పించాలి

### జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్, ఐపిఎస్

తాడ్వాయి డిసెంబర్ 07మేజర్ న్యూస్ సూర్య : మేడారం మహా జాతర సందర్భంగా బందోబస్తు కోసం వచ్చేటువంటి అధికారులు,సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వసతులు ఏర్పాటు చేయాలని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంగలాపూర్ నుంచి మొదలుకొని బయ్యక్కపేట ,మేడారంలో వసతుల కోసం నిర్దేశించిన ప్రదేశాలను స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఆయా ప్రదేశాలలో చేస్తున్న ఏర్పాట్లపై సమీక్ష చేస్తూ మేడారం మహా జాతర బందోబస్తు కోసం వచ్చేటువంటి అధికారులు సిబ్బంది కి ఎటువంటి లోటుపాట్లు లేకుండా వసతులు ఏర్పాట్లు చేయాలని, నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. జాతర ప్రారంభానికి ముందే పనులు పూర్త చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం మేడారం లో జరుగుతున్న రహదారి పనులను, అలాగే గుడి లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఓఎస్డీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ములుగు డి.ఎస్.పి రవీందర్, పసర సీఐ



దయాకర్,ఆర్ ఐ లు స్వామి, వెంకటనారాయణ, తిరుపతి, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ,మధుకర్ తదితరులు పాల్గొన్నారు.





# ఓటు హక్కు ప్రజాస్వామ్య పునాది



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, డిసెంబర్ 7, మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, ఎన్నికల విధులు నిర్వహించనున్న ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియో గించుకునే సౌకర్యాన్ని కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.మొదటి, రెండవ, మూడవ విడతలుగా జరిగే గ్రామ పంచాయితీ ఎన్నికలకు సంబందించిన పోలింగ్ లో ఆయా మండలాల్లో ఓటరుగా నమోదై, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగులు తాము ఓటరుగా నమోదైన సంబంధిత మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు.మొదటి విడత పోలింగ్ వారికి డిసెంబర్ 9 న, రెండవ విడత పోలింగ్ వారికి డిసెంబర్ 12 న , మూడోవ విడత పోలింగ్ వారికి డిసెంబర్ 15 న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నిర్వహిస్తారన్నారు.అన్ని మండలాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయబడినట్లు, ఓటర్ల జాబితా, వార్డు నంబర్ వివరాలు తెలియజేసేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. మొదటి విడత ఎన్నికలు జరిగే చిల్పూర్ ఎంపీడీవో ఆఫీస్, ఘన్పూర్ రైతు వేదిక,జాఫర్గడ్ లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్,లింగాల ఘనపూర్ లోని ఎంపీడీఓ ఆఫీస్, రఘునాథపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించు కోవచ్చన్నారు ఈ సదుపాయం వినియోగించుకోవడానికి ఉద్యోగులు తమ ఎన్నికల విధుల అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీతో పాటు , ఓటర్ ఐడీ జిరాక్స్ లేదా ఏదైనా ఒక గుర్తింపు కార్డును జతచేసి సంబంధిత ఎన్నికల అధికారికి సమర్పించాల్సి ఉంటుందన్నారు ధృవీకరణ అనంతరం వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేస్తారని,ఓటు వేసిన తరువాత బ్యాలెట్ను నిర్దేశించిన కవర్లో ఉంచి, అక్కడ ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్సులో వేయాల్సిందిగా సూచించారు.

# గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




రేగొండ/కొత్తపల్లిగోరి, డిసెంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య): గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తపల్లిగోరి, రేగొండ మండలాల్లో జగ్గయ్యపేట, సుల్తాన్ పూర్,





వెంకటేశ్వర్లపల్లి, రేగొండ, రామన్నగూడెం తండా, జూబ్లీనగర్ గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ కూడా పాల్గొన్నారు. పబ్లిక్ కార్నర్ మీటింగ్లలో ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ... గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో పెద్దగా అభివృద్ధి కనిపించలేదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లోనే పలు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు వేగంగా అమలవుతున్నాయని వివరించారు. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ప్రజలే పాలకులే అన్న భావనతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామని, రాబోయే రోజుల్లో మరిన్ని పనులు చేపడతామని వెల్లడించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్, ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత సంపత్ రావు, మండల అధ్యక్షుడు



నర్సయ్య రెండు మండలాల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి చేస్తా అవకాశం ఇవ్వండి





చిట్యాల, డిసెంబరు 7 మేజర్ న్యూస్: గతంలో ఎంపిటిసిగా అవకాశం ఇచ్చారు, మళ్లీ రిజర్వేషన్ అనుకూలంగా రావడడంతో బీసీ మహిళ సర్పంచ్ గా బరిలో ఉన్నట్లు మరోసారి అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధి కి పూర్తి సహకారం ఇస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కట్కూరి పద్మ నరేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఇంటింటి ప్రచార నిర్వహించి

## సర్పంచ్ అభ్యర్థి కట్కూరి పద్మ నరేందర్ జోరుగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారం

ఉంగరం గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, సర్పంచ్ అభ్యర్థి కట్కూరి పద్మ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి నేటికి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న క్రమంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలని కోరారు. గత పదేండ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలు పట్టించుకోని వారు ఈ రోజు గెలిపిస్తే అభివృద్ధి చేస్తా అని చెప్పుతూ కొత్త నాటకంతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకోమురు, గడ్డం కొమరయ్య, బుర్ర లక్ష్మణ్ గౌడ్, కొక్కుల సదానందం, వార్డు మెంబర్ అభ్యర్థులు కొక్కుల రమేష్, దబ్బేట రవి, గంగాధర రవీందర్, అల్లం అనూష రాజు, గుర్రపు సునీత తిరుపతి, సీనియర్ నాయకులు అరెపెల్లి నరసింహ రాములు, ఆకుల రవీందర్, సరిగోమ్ముల సదయ్య, మైదం రాజ్ కుమార్, అంకం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండంపేట వార్డు అభ్యర్థి పై ఎన్నికల అధికారికి పిర్యాదు

మల్హర్, డిసెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొండంపేట 8 వ వార్డులో అభ్యర్థి నామినేషన్ లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. నామినేషన్ ల పై శనివారం అభ్యంతరాల స్వీకరణ ఉండగా 8 వ వార్డు తరుపున నామినేషన్ వేసిన నేరెళ్ళ అశోక్ తన ప్రత్యర్థి ఎట్టవేన శరత్ పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ రిటర్నింగ్ అధికారులకి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశాడు. శరత్ అనే వ్యక్తి కి ఇదే మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీ లో తన కుటుంబ సభ్యులతో పాటు తను ఓటర్ గా నమోదు అయ్యాడని ,రిజర్వేషన్ అనుకూలించకపోవడంతో కొండంపేట లో ఉన్న ఓటర్ లిస్ట్ పేరు ను ఆధారంగా చేసుకొని నామినేషన్ వేశాడని ఇది చెల్లుబాటు కాదని రిటర్నింగ్ అధికారికి పిర్యాదు చేశారు. పిర్యాదు సేకరించిన అధికారులు విచారణ చేపట్టారు. అధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారో అనే విషయం పై సందిగ్ధం ఏర్పడింది. రెండు గ్రామ పంచాయతీల్లో పేరు ఉన్న వ్యక్తి పోటీకి అనర్హుడు అని గతంలో న్యాయస్థానాల తీర్పులు ఉన్న నేపథ్యంలో అధికారుల నిర్ణయం పై ఉత్కంఠ నెలకొంది.

## కాంగ్రెస్ లో చేరిన టిఆర్ఎస్ నాయకులు



మహాదేవపూర్. డిసెంబర్ 7.మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలంలోని రాపెల్లి కోట గ్రామ టి ఆర్ ఎస్ యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ఐ టి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టి పిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆదేశాలమేరకు జిల్లా గ్రంథాలయ చేర్మెన్ కోట రాజబాబు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కటకం అశోక్ సమక్షంలో టి ఆర్ ఎస్ గ్రామ శాఖ యూత్ నాయకుడు బల్ల సంతోష్ కుమార్, ఎస్సి సెల్ యూత్ నాయకుడు గురిజాల బాలకృష్ణ టి ఆర్ ఎస్ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారిని పార్టీ లోకి ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పారు. ఈ కార్యక్రమం లో రాపెల్లి కోట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుండాల నీలయ్య. ఇందిరమ్మ కమిటి సభ్యులు మోతె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శన మేళలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు, ఉపాధ్యాయుడు



మహాదేవపూర్, డిసెంబర్ 7.మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 5,6న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైర్ మేళా లో మహాదేవపూర్ జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి ఆరెందల రాజశేఖర్ ప్రదర్శించిన స్మార్ట్ ఎమర్జెన్సీ డివైస్, అలాగేటీచర్స్ ఎగ్జిబిట్ లో ఉపాధ్యాయుడు బి ప్రభాకర్ రెడ్డి ప్రదర్శించిన ప్లానేటోరియం అంబరెల్లా ( గొడుగు నక్షత్రాలు) స్టేట్ లెవెల్ కు సెలెక్ట్ అయినారు. స్మార్ట్ డివైస్ పరికరం ఒక వ్యక్తి అత్యవసర పరిస్థితుల్లో ఉన్నప్పుడు పోలీసులకు మరియు కుటుంబసభ్యులకు వినియోగదారుడి యొక్క లైవ్ లొకేషన్తో కూడిన సందేశాన్ని ఆటోమేటిక్గా మెస్సేజ్ రూపంలోనూ, మిస్డ్ కాల్ రూపంలోనూ పంపిస్తుందని దీనిలో స్వీయ రక్షణ కోసం పెప్పర్ స్ప్రే వ్యవస్థ కూడా అమర్చబడి చిన్నగా ధరించడానికి సులభంగా, వాడటానికి అనువుగా ఉండి మహిళలు, వృద్ధులు మరియు ఒంటరిగా ప్రయాణించే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.మొత్తంగాఈ పరికరం ప్రమాద సమయాల్లో త్వరిత సహాయం, రక్షణ మరియు నమ్మకాన్ని అందించే ఈ ఎగ్జిబిట్ రాష్ట్రస్థాయికి సెలెక్ట్ కావడం మహాదేవపూర్ మండలానికేగర్వకారణం.మరో విద్యార్థి మంథని అభినిత్ నదుల్లో చెత్తను తొలగించే ఆటోమెటిక్ మిషన్ ఎగ్జిబిట్ జిల్లా స్థాయి మూడవ బహుమతి రాగ సల్వాల సంకీర్తన రెడ్యూస్ ప్లాస్టిక్ పొల్యూషన్ అనే అంశంతో సెమినార్ లో మూడవ బహుమతి గెలుచుకుంది.సల్వాల నందిని, సంకీర్తన చేసిన అంబపలుకు మ్యాజిక్ షోకి 6వ తరగతి విద్యార్థుల మైమ్ షోకి ప్రత్యేక బహుమతులు పొందారు.ఈ ప్రాజెక్టులకి బయాలజీ టీచర్ ప్రభాకర్ రెడ్డి. ఫిజిక్స్ టీచర్ దేవేందర్ రెడ్డి గైడ్ గా వ్యవహరించారు.మహాదేవపూర్ బాలుర పాఠశాల నుండే రెండు ప్రాజెకట్స్ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.జిల్లా విద్యాధికారి ఎం రాజేందర్ విద్యార్థులను గైడ్ టీచర్ ప్రభాకర్ రెడ్డిని అభినందించారు.మహాదేవపూర్ ఎం ఈ ఓ ప్రకాష్ బాబుగ హైస్కూల్ హెడ్మాస్టర్ ఆర్ అనిల్ కుమార్,ఇతర ఉపాధ్యాయులు రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, దేవేందర్ రెడ్డి, రాజయ్య,పి డి.రమేష్, లచ్చయ్య, అనిల్,సమ్మయ్య,



షాజహా,అనిత, కవిత, కిరణ్ కుమార్, కోటేశ్వర్,శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు విజేతలను అభినందించారు.





# ఘనంగా మార్గశిర ఆరుద్ర రుద్రాభిషేకం



నెక్కొండ డిసెంబర్ 7 మేజర్ న్యూస్ ( సూర్య): నెక్కొండలోని శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ఘనంగా రుద్రాభిషేకాలు జరిగాయి. సంవత్సరంలో పరమశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన మహాశివరాత్రి పర్వది నంతో సమానమైన మార్గశిర మాస ఆరుద్ర నక్షత్రం ఆదివారం కావడంతో ఆలయ అర్చకులు బి.వి.ఎన్.శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కూడా అధిక సంఖ్యలో హాజరై పంచామృత అభిషేకాలు చేశారు. శివ భక్తుల శివనామ స్మరణతో ఆలయం కిటకిటలాడింది.బ్రహ్మ విష్ణు సంవాదంలో పరమశివుడు స్తంభ రూపంలోకి మార్గశిర ఆరుద్ర నక్షత్రం రోజున నిరాకారుడిగా అదృశ్యమై మహాశివరాత్రి పర్వదినాన లింగ రూపంలో దర్శనమి చ్చారని , అందుకే మహాశివరాత్రి పర్వదినంతోపాటు మార్గశిర మాస ఆరుద్ర నక్షత్రం విశేష ఫలితాలను ఇస్తూ భక్తులు శివుని అనుగ్రహం పొందేందుకు దోహదం చేస్తుందని వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి అన్నారు . ఈ రోజున రుద్రాభిషేకాల్లో పాల్గొన్న భక్తులకు ఈతి బాధలు తొలగిపోతాయన్నారు.కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర సేవాసమితి ప్రతినిధులు భూపతి వీరన్న,రాములు, కిషన్,గోపీనాథ్ ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# చెడు వ్యాసనాలకు యువత దూరంగా వుండాలి



## మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్

కాటారం, డిసెంబర్ 06, మేజర్ సూర్య న్యూస్: చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలని కాటారం మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం కాటారం గ్రామానికి చెందిన చీర్ల రాజబాపు తండ్రి కీర్తిశేషులు పోశిరెడ్డి జ్ఞాపకార్థకంగా క్యారం బోర్డును గ్రామపంచాయతీలోని 1వ వార్డ్ యువతి యువకుల అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా చీర్ల రాజబాపు కుటుంబ సభ్యులను అభినందిస్తూ, యువత ఆల్కాహాల్, గంజాయి లకు అలవాటు పడి ఉజ్వల భవిషత్తు ను నాశనం చేసుకోవద్దని అన్నారు, అలాగే యువత క్రీడాలా పట్ల ఆసక్తి పెంచుకొని క్రీడాలల్లో రాణించాలని యువతకు సూచన చేశారు ఈ కార్యక్రమం లో చీర్ల రాజబాపు, మద్ది సూర్యనారాయణ, గడ్డం కొమురయ్య యాదవ్, పున్నం రమేష్, చిలువేరీ రూపేష్, కోడెల సాయికిరణ్, 1వ వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో సత్తాచాటిన ఆదర్శ విద్యార్థులు

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

.కాటారం, డిసెంబర్ 06, మేజర్ సూర్య న్యూస్: జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు వివిధ విభాగాల్లో సత్తా చాటి విజేతలుగా నిలిచారు. సైన్స్ సెమినార్ లో సృజన అనే విద్యార్థిని ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. సీనియర్ కేటగిరీలో అస్వద్, అబ్దుల్ రెహన్ అనే విద్యార్థులు నీటి సంరక్షణ, నిర్వాహణపై వాటర్ వైస్ ఫ్యూచర్ బ్రైట్ అనే వినూత్న ఆలోచనతో రూపొందించిన ప్రాజెక్ట్ ద్వితీయ బహుమతి సాధించింది. జూనియర్ కేటగిరీలో గ్రీష్మవేద, జష్మిత ఎమర్జింగ్ టెక్నాలజీ విభాగంలో





రూపొందించిన ఆటో డ్రైన్ గేట్ ప్రాజెక్ట్ ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. సాంస్కృతిక విభాగంలో గ్రూప్ డ్యాన్స్ ప్రథమ బహుమతి, సోలో సింగింగ్ నవ్య మొదటి బహుమతి సాధించారు. జిల్లా స్థాయి స్కిట్ లో పర్యావరణ పరిరక్షణపై ఇచ్చిన ప్రదర్శన సైతం మొదటి స్థానం సాధించి అందరిని ఆలోచింపజేసింది. విజేతలకు జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేశారు. జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో అన్ని విభాగాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను, గైడ్ టీచర్లను ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు సన్మానించి అభినందించారు. రాష్ట్ర స్థాయిలోనూ సత్తా చాటి మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# గ్రామ ప్రజల కష్టసుఖాల్లో పాలుపచుకునే వారికి ఓటు వేసి గెలిపించండి

**ఆల్వార్ బండ తండ (శంకర్ తండా)**

**సర్పంచ్ అభ్యర్థి బానోత్ మంగ్తి లచ్చిరాం**

**గ్రామం నుండి జడ్పిటిసి గెలిచిన అభివృద్ధి చేసింది ఏమీ లేదు**

**గత ఐదు సంవత్సరాలుగా సర్పంచ్ గా ఉండి గ్రామానికి చేసిన అభివృద్ధి ఏంటో చూపించాలని డిమాండ్**

**ఒకే కుటుంబం నుంచి ఎన్నిసార్లు అవకాశం ఇస్తారు ఆలోచించండి అని గ్రామస్తులకు విజ్ఞప్తి**





జఫర్ ఘడ్, డిసెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: నిత్యం గ్రామ స్తులతో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుని గ్రామ అభివృద్ధికి కృషి చేసే వారికి ప్రజలందరూ ఆలోచించి ఓటు వేసి గెలిపించాలని ఆల్వార్ బండ తండ (శంకర్ తండా) గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బానోత్ మంగ్తి లచ్చిరాం అన్నారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ గతంలో గ్రామం నుండి జడ్పిటిసి గా పని చేసిన గ్రామానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదని, అదేవిధంగా గత ఐదు సంవత్సరాలు సర్పంచిగా పనిచేసిన వారు కూడా ఇలాంటి అభివృద్ధి చేయలేదని ప్రజలను గాలికి వదిలేసి తమ స్వలాభం కోసమే పని చేశారని అని ఆరోపించారు. గ్రామం నుండి జడ్పిటిసిగా అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధికి కనీసం వీధి రేట్లు కూడా వేయించలేదని ఆమె ఆరోపించారు. తాము గతంలో రేగడి తండ సర్పంచిగా పనిచేసినప్పుడు గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ప్రజల కష్టసుఖాల్లో పాల్గొని నేటికీ ప్రజలలో ఉన్నానని వారు గుర్తు చేశారు. ఒకే కుటుంబం నుండి గతంలో ఎంపీటీసీగా, జడ్పిటిసిగా, గత ఐదు సంవత్సరాలు సర్పంచిగా పనిచేసి తిరిగి మళ్ళీ ఇప్పుడు సర్పంచ్ అభ్యర్థిగా గత ఆరు ఏడు సంవత్సరాల గ్రామాలలో కనిపించని వారు నేడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వచ్చారు ప్రజలు ఆలోచించుకోవాలని ఆమె కోరారు. మరోసారి వారికి నమ్మి అవకాశం ఇస్తే గ్రామ ప్రజలని నట్టేట ముంచి సిటీకే పరిమితమైతా రని ఆమె తెలిపారు. ఎల్లప్పుడూ మీ వెంట ఉండి మీ కష్టసుఖాలు తెలిసి మీ సమస్యలు పరిష్కరించే తనకు తన కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు.

# గీసుగొండ పోలీసుల కవాతు



గీసుగొండ డిసెంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య)పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తుగా పోలీసులు ఆదివారం కవాతు నిర్వహించారు.సీఐ డి.విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించి ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు.ఎన్నికల నియమాలను అందరు పాటించాలని,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు.పోలీసు కవాతులో ఎస్.ఐ కుమార్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి



## శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును ఆకాంక్షిస్తూ మండలంలో ప్రచారం

గణపురం రూరల్, డిసెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధిస్తేనే గ్రామాల అభివృద్ధికి బాటలు పడతాయని శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూద నాచారి పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఆది వారం మండలంలోని ధర్మారావుపేట, నగరంపల్లి, అప్పయ్యపల్లి, కొండాపూర్, గొల్లపల్లి, పరుశరాంపల్లి, గాంధీనగర్ గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించటర్లను అభ్యర్థించారు. గాంధీనగర్ లో రత్నం రవి లేడీస్ పర్సు గుర్తు, ధర్మారావుపేటలో ఆకుల తిరుపతి ఉంగరం గుర్తు, నగరంపల్లిలో కొడారి హైమవతి-ధనుంజయ్ దంపతులు కత్తెర గుర్తు, అప్పయ్యపల్లిలో నోముల సాంబయ్య బ్యాట్ గుర్తు, కొండాపూర్లో మద్దెల విజయ-అశోక్ దంపతులు కత్తెర గుర్తు, గొల్లపల్లిలో కర్రె ప్రవీణ్ బ్యాట్ గుర్తు, పరుశరాంపల్లి లో ఉడుత సాంబయ్య కత్తెర గుర్తు తరపున ప్రచారం చేశారు. అనంతరం సిరికొండ మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలిచిందని పేర్కొన్నారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో అన్నదాతలకు ఆర్థిక భరోసా కల్పించామని, 24 గంటల ఉచిత విద్యుత్తుతో వ్యవసాయానికి జీవం పోశామని తెలిపారు. కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులతో బీడు భూములను సస్యశ్యామలం



చేసిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు. దళితులకు దళితబంధు, పేదలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, వృద్ధులకు ఆసరా పింఛన్లు వంటి పథకాలతో ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చామని తెలిపారు. పల్లె ప్రగతి ద్వారా గ్రామాలకు ట్రాక్టర్లు, డంపింగ్ యార్డులు, స్మశాన వాటికలు నిర్మించి, గ్రామాల రూపురేఖలను మార్చామని, పంచాయితీలకు నిధులు నేరుగా అందేలా చూశామని గుర్తుచేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం, కేవలం మూడు నెలల్లోనే అభివృద్ధిని అటకెక్కించిందని సిరికొండ మధుసూదనాచారి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిం దన్నారు. బీఆర్ఎస్ హయాంలో సక్రమంగా అందిన సంక్షేమ పథకాలు నేడు గందరగోళంలో పడ్డాయని ఆరోపిం చారు. ఆసరా పింఛన్లు సక్రమంగా అందడం లేదని, రైతుబంధు ఎప్పుడు వస్తుందో తెలియక పేద ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని, కాం గ్రెస్ ప్రభుత్వం పట్టించుకో వడం లేదని మండిపడ్డారు. కేవలం మాటలు చెప్తున్నారే తప్ప చేతల్లో శూన్యమేనని ఎద్దేవా చేశారు. గ్రామాల అభివృద్ధిని కొనసాగించాలంటే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవడం అత్యవసరం అని ఎమ్మెల్సీ సిరికొండ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రశ్నించాలన్నా, గ్రామాలకు నిధులు సక్రమంగా వచ్చేలా చేయాలన్నా, బీఆర్ఎస్ అభ్యర్థులకు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయికి ఎంపికైన గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు




మహాదేవపూర్. డిసెంబర్ 7.మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఇన్స్పైర్ మేళాలో మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్టు పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డిని తెలిపారు. విద్యార్థులు ఎస్ నైసి,వి.మధుప్రియ తయారుచేసిన రిక్రియేషన్ మ్యాథమెటిక్స్ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. గ్రీన్ ఎనర్జీ ప్రదర్శనలో ఆమని స్వాతిక రెండో బహుమతి గెలుపొందారని ఎమర్జింగ్ టెక్నాలజీ తయారుచేసిన శ్రేయాన్ దేబనాథ్ నికిత రెడ్డి లు మూడవ బహుమతి రాగా తమ మేధస్సుతో సమాజానికి ఉపయోగపడే విధంగా ఆవిష్కరణలు ఉత్పత్తి చేసి బహుమతులు పొందారు. అత్యుత్తమ ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి ఎం రాజేందర్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. విద్యార్థుల విజయానికి సహకరించిన సైన్స్ గైడ్ ఉపాధ్యాయులు,విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ లు అభినందించారు.

## రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ కరాటే పోటీలలో శాంతినికేతన్ విద్యార్థుల ఘనవిజయం



టేకుమట్ల డిసెంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కింగ్ ఫూ కరాటే పోటీలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలోని శాంతినికేతన్ విద్యార్థిని విద్యార్థులు చక్కటి ప్రతిభను ప్రదర్శించి స్టేట్ లెవెల్ కింగ్ ఫు కరాటే ఛాంపియన్షిప్ 2025 ట్రోఫీని సాధించినట్లు శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మియాపురం హరీష్ కుమార్ తెలిపారు. ఈ కరాటే పోటీల్లో శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు చక్కటి ప్రతిభను కనబరిచారని, ప్రతిభను గుర్తించిన వీర కుంపు కరాటే అకాడమీ వారు విద్యార్థిని విద్యార్థులను ప్రశంసించారు. పిల్లలు చూపిన క్రమశిక్షణ ధైర్యం నైపుణ్యం ఆత్మవిశ్వాసం అందరిని ఆకట్టుకుంది, విద్యార్థిని విద్యార్థులకు కృషి ట్రైనర్ల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసి ఈ విజయానికి ప్రధాన కారణం అయ్యాయని, కుంగు ఫూ కరాటే యొక్క ప్రాధాన్యత ఇవి పిల్లలను ఆత్మవిశ్వాసం ఉన్న వ్యక్తులుగా మార్చే అత్యుత్తమ మార్గాల్లో ఒకటని వారన్నారు. కరాటే పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి పాఠశాలకు గుర్తింపు ఇచ్చిన విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులకు, ప్రత్యేక కృతజ్ఞతలని, అలాగే విద్యార్థులు చూపిన ప్రతిభకు పాఠశాల మేనేజ్మెంట్, భవిష్యత్తులో కూడా పిల్లలు ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ మియాపురం హరీష్ కుమార్ తెలిపారు.

# ములుగులో వైభవంగా ఆధ్యాత్మిక ఉత్సవాలు



### పరమశివుడికి మహా జలాభిషేకం

### అయ్యప్ప భక్తుల మహా పడిపూజ



ములుగు, డిసెంబర్ 7, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా కేంద్రంలో ఆదివారం ఆధ్యాత్మిక వైభవం వెల్లివిరిసింది. స్థానిక నగరేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా శివుడికి మహా జలాభిషేకం నిర్వహించారు. శివుడి జన్మనామమైన మార్గశిర ఆర్ధ నక్షత్రం రోజు కావడంతో నగరేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా జలాభిషేకం నిర్వహించారు. స్థానిక నాయకపు వాడ చేదబావి నుంచి కలశాలతో నీరు తీసుకొని భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. నంది, పరమశివులను అభిషేకం చేస్తూ ఎనిమిది వందల మంది భక్తులు హర హర మహాదేవ అంటూ అభిషేకంలో పాల్గొన్నారు. అత్యంత ప్రీతికరమైన రోజున శివయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి శివనామస్మరణతో జపం చేశారు. అనంతరం భక్తులకు శివాలయ ఉత్సవ కమిటీ తీర్థప్రసాదాలు అందించారు. సుమారు 800 మంది భక్తులు పాల్గొనగా ఆర్ధా నక్షత్రంలో బోళా శంకరుడు శివతాండవం చేస్తుండగా జలాభిషేకం చేస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. భక్తులకు ఆయురారోగ్యాలతో కోటి పుణ్యాలు చేసిన మోక్షం కలుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు నరసింహమూర్తి, శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాదం కుమార్, కోశాధికారి గంగిశెట్టి శ్రీనివాస్, సలహాదారులు చింతనిప్పుల బిక్షపతి, గంద్రకోట కుమార్, గొల్లపల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు ఎల్లావుల అశోక్, వాంకుడోత్ జ్యోతి, దిడ్డి రాజ్ కుమార్, తుమ్మ అమర్నాథ్, గంగిశెట్టి రాజ్ కుమార్, గాదం దేవేందర్, సుంకరి రవీందర్, బరపాటి శోభ, కార్యదర్శులు చుంచు రమేష్, కొమురవెల్లి సతీష్, వలుపదాసు మమత, సభ్యులు కొమురవెల్లి రమేష్, అడ్డగూరి మహేందర్, చీదర్ల రాజేందర్, సూర్యదేవర విశ్వనాథ్, కొత్తపల్లి పోషన్న, పులి ప్రకాష్, మెరుగు రమేష్, కంది జీవన్ రెడ్డి, సూర కిషన్, తడక సుధాకర్, దూడబోయిన మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## 18 కలశాలతో అయ్యప్ప స్వాముల మహా పడిపూజ..

ములుగులోనీ రామాలయ ప్రాంగణంలో అయ్యప్ప మాల ధారణ భక్తుల మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. మహా పడిపూజోత్సవ కార్యక్రమం 18వ పడి రుద్రోజు ఆనందాచారి గురు స్వామి ఆధ్వర్యంలో జరగగా సుమారు వెయ్యి మంది మాల ధారణ భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప భక్తమండలి సభ్యులు స్వామివారిని కొలువగా



నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీశ్రీశ్రీ దేవేశ మిశ్రా గురుస్వామి కరకమలములచే పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా సెషన్స్ జడ్జి ఎస్ విపి సూర్య చంద్ర కళ హాజరై ఆశీర్వాదాలు పొందారు. మాల ధారణ అయ్యప్ప స్వాములు నగర సంకీర్తన వైభవంగా జరిగింది. వారికి మహిళలు మంగళహారతులతో నీళ్లారగించారు. అయ్యప్ప పడిపూజ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు శిలమంతుల విఘ్నేశ్వర చారి, బోడ కుమారస్వామి, దాసరి రమేష్ స్వామి, ప్రధాన కార్యదర్శిఓం ప్రకాష్, దొంతి రెడ్డి వాసుదేవ రెడ్డి, కోశాధికారి రుద్రోజు ఆనందాచారి, ఏరువా పాపిరెడ్డి స్వామి, కార్యదర్శులు రాకేష్ రెడ్డి, కొండి రవీందర్, మేకల మహేందర్, కలశాల ఇన్చార్జిలు పిట్టల భద్రయ్య, కొత్తపల్లి బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపల్లిగోరి ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతా..

### కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులు..

### ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం

### గాంధీనగర్, నిజాంపల్లి, కొత్తపల్లిగోరి గ్రామాల్లోని

### ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే జీఎస్సార్



కొత్తపల్లిగోరి(రేగొండ), డిసెంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య): నూతన మండలం కొత్తపల్లిగోరి ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని, కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం సాయంత్రం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం గాంధీనగర్, నిజాంపల్లి, కొత్తపల్లిగోరి గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... కొత్తగా ఏర్పాటైన మండలం కొత్తపల్లిగోరిని అన్ని విధాలా అభివృద్ధి చేసి, నియోజకవర్గంలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే చాలా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నాయకులు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్, మండల అధ్యక్షుడు నర్సయ్య, సుధనబోయిన ఓం ప్రకాష్ పలువురు జిల్లా మండల నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి





## - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

దంతాలపల్లి,డిసెంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు.ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ అభ్యర్థులు పెద్దముప్పారం కసిరెడ్డి స్పందన నవీన్ రెడ్డి ,రామానుజపురం అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి,వేములపల్లి గుమ్మడవెల్లి రవి,నిదానపురం దుండి సంధ్య వెంకటేశ్వర్లు,ఆగాపేట కొత్త యాకయ్య,రామవరం దైద సుమలత వెంకన్న, తూర్పు తండ గూగులోతు పొట్యా,దుబ్బతండ గూగులోతు మంగిలాల్, దంతాలపల్లి పొన్నోటి బాలాజీ, గున్నెపల్లి మద్దుల రజిత,కుమ్మరికుంట్ల పులుసు మాధవి,రేపోని బేతమల్ల జయరాజు,దాట్ల కొమ్మినేని రాములమ్మ, బీరిశెట్టిగూడెం జెట్టి మహేశ్వరి - ఆజాద్ చంద్రశేఖర్,వాల్యతండ గూగులోతు చంద్రావతి అభ్యర్థులతో కలసి గ్రామాల్లో ర్యాలీ తీసి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కొరకు ముమ్మర ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రజాపాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్మీ సెల్లు కృషి చేస్తున్నారని,మహిళల కోసం పథకాలు జీరో వడ్డీ రుణాలు,రు.500కి గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ ఉచిత ప్రయాణం,మహిళలకు బస్సుల యాజమాన్యం,మహిళల కోసం సోలార్ పవర్ యూనిట్లు ఇవన్నీ మహిళా సాధికారతకు దారితీసే బలమైన అడుగులు అన్నారు.పదేళ్ల బారాస హయాంలో విస్మరించిన ప్రజా ఆకాంక్షలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్నిశలు శ్రమిస్తున్నారని, ఎన్నికల హామీల అమలు పక్కాగా చేపడతామన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గానికి 200 కోట్ల నిధులు తీసుకవచ్చి అభివృద్ధి,సంక్షేమంలో నియోజకవర్గ ముందుండేలా చూస్తున్నానని, మండలంలో సుమారు 27 కోట్ల రైతు రుణమాఫీ చేశామని,గత ప్రభుత్వం చేసినటువంటి అప్పులు,వడ్డీలు చెల్లిస్తూ ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుందని, ప్రతి గ్రామంలో నా గెలుపు కోసం కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వారిని బలపరిచి టికెట్ ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూగులోతు బట్టు నాయక్,పిఎసిఎ చైర్మన్ సంపేట రాము గౌడ్,గురుపాల్ రెడ్డి, లింగారెడ్డి,కసిరెడ్డి నవీన్ రెడ్డి,నరసింహ రెడ్డి,కొమ్మినేని సతీష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్,గుమ్మడవెల్లి పర్షయ్య,మల్లం శ్రీను,వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రాం రెడ్డి,రాములు,పడిదం లింగన్న,వీరన్న,నెమ్మది యాకయ్య పాల్గొన్నారు.




# ఒక్క అవకాశం ఇవ్వండి

## - అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా



ఇనుగుర్తి, డిసెంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య): పోలింగ్ సమయం దగ్గర పడడంతో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఇనుగుర్తి సర్పంచి అభ్యర్థి తమ్ముడపల్లి కుమార్ ఆదివారం గ్రామంలోని ప్రతి గడప గడపకు తిరిగి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గ్రామంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని అందుకే తనకు అవకాశం ఇవ్వాలని, ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాను అని ప్రజలకు తెలియజేస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈనెల 11వ తేదీన జరిగే పోలింగ్ రోజున ఓటర్లు తమ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.గెలిచిన కొంత కాలంలోనే మండల కేంద్రాన్ని ఆధునిక హంగులతో తీర్చి దిద్దుతానని, ఇనుగుర్తి మండల కేంద్రంలో శాశ్వతంగా గుర్తుండిపోయే అభివృద్ధి పనులకు శ్రీకారం చూడతానని ప్రచారంలో భాగంగా అన్నారు. అధికారంలో లేని వారికి ఓటు వేస్తే ఆగం అవ్వాల్సిందే అని ఈ సందర్భంగా అన్నారు.

# ఏకగ్రీవాలకు పెద్దపీట

- 11 సర్పంచ్, 89 వార్డు సభ్యులు ఏకగ్రీవం
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఏకగ్రీవానికి కృషి చేయండి
- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్





దంతాలపల్లి,డిసెంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): సర్పంచ్ స్థానాలకు ఏకగ్రీవాలకు కోసం నియోజకవర్గంలోని ప్రజలు,నాయకులు కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 11 మంది సర్పంచిగా, 89 వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, ఇంకా మూడో విడత ఎన్నికలు జరిగే మండలాల్లో కూడా ఏకగ్రీవాలకు పెద్దపీట వేసే అవకాశం ఉన్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోనే మేధావులు యువత ప్రజలు ఆలోచించాలని ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలోకి తీసుకెళ్తున్నాడని, గత బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, ప్రతి గ్రామంలో ఇండ్లు,వివిధ సంక్షేమ పథకాల కోసం టిఆర్ఎస్ నాయకులు వసూళ్లకు పాల్పడ్డారని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు బట్టు నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్, పొన్నోటి బాలాజీ,నెమ్మది యాకయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంపేట సురేష్ , హరికృష్ణ, లింగారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,గిర్వాణి పాల్గొన్నారు.

# సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

## - ఎర్రజెండా తోనే ప్రజల సమస్యలు పరిష్కారం
## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

పాలకుర్తి డిసెంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య) : సమాజంలో ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం కావాలంటే సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పిలుపునిచ్చారు.ఆదివారం పాలకుర్తి మండలం లోని గూడూరు గ్రామంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సిపిఎం మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య అధ్యక్షత వహించగా సోమయ్య పాల్గొని మాట్లాడుతూ 2004 నాటి కేంద్ర ప్రభుత్వ హాయంలో వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టం , సమాచార హక్కు చట్టం 2005 తేవడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమైంది అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలకే పరిమితం అవుతున్నాయి తప్ప అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు.కార్మికులు, రైతులు, విద్యార్థి, యువజన, గిరిజన మహిళ హక్కులు కోసం నిరంతరం పోరాడుతున్నది సిపిఎం ఒకటేనని స్పష్టం వారు చేశారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి ఎర్రజెండ విధానము మాత్రమే సరియైన మార్గమని అందుకోసం మండలంలోని వివిధ గ్రామాలలో సిపిఎం బల పరిచిన సర్పంచ్ , వార్డు సభ్యులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి ప్రజలు తోడ్పడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, గడ్డి సమ్మయ్య, బెల్లి విజయ, పనికెర భాస్కర్, శ్రీను, రాజు, రవి పాల్గొన్నారు.



## ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ప్రచార

# ఖర్చును పకడ్బందీగా నమోదు చేయాలి

### -ఎంపిడిఓ దీపిక

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 7. పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు ప్రచారంలో భాగంగా చేసే వ్యయం వివరాల నమోదు విషయమై రిజిస్టర్లు అభ్యర్థులు నిర్వహించాలని మండల ఎంపిడిఓ దీపిక అన్నారు. బయ్యారం మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద అన్ని గ్రామాల సర్పంచ్,వార్డ్ మెంబర్లు గా పోటీ చేస్తున్న అభ్యర్థులు పాటించాల్సిన నియమాలపై అవగాహన సదస్సు ఎంపీడీవో ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థి 1.5 లక్షలు ఖర్చుచెయ్యాలని, వార్డు మెంబెర్ 30 వేలు ఖర్చు చెయ్యాలి.అదేవిధంగా బయ్యారం, కొత్తపేట గ్రామ పంచాయతీలు 5 వేల జనాభా మించి ఉండడం వల్ల సర్పంచ్ అభ్యర్థికి 2.5 లక్షలు,వార్డు మెంబెర్ 50 వేలు ఖర్చు చెయ్యాలని సూచించారు.ఖర్చుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చేసి ఎంపిడిఓ కార్యాలయంలో డిస్టిక్ అబ్జార్వర్స్ సమక్షంలో మూడు సార్లు తీసుకురావాలన్నారు.ఈ నెల 8,10,12 తేదీలలో ఖర్చు వివరాలు తెలపల న్నారు.అభ్యర్థులు 12 తారీకు సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగించాలన్నారు.ఖర్చు వివరాలు సరిగ్గా తెలపనిచో అభ్యర్థులు రాబోయే ఐదు సంవత్సరాలలో ఎలాంటి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని సూచించారు.అభ్యర్థులు పెట్టె ఖర్చు గవర్నమెంట్ ఇచ్చిన రేటు చాట్





ప్రకారం ఉండాలని అభ్యర్థులకు చూచించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు,తహశీల్దార్ నాగరాజు,సిఐ రవి కుమార్,ఎస్ఐ తిరుపతి, ఎక్స్పెండెచర్ టీమ్, ఎంపీఓ చంద్ర మోహన్,పోటీ చేయుచున్న అభ్యర్థులు వారి తరపు ఏజెంట్లు, రెవెన్యూ,పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

### – చేతల పార్టీ కాంగ్రెస్ పార్టీ
### – గ్రామాలలో ఎమ్మెల్యే మురళి నాయక్ కు డిసిసి అధ్యక్షురాలు ఉమామురళి నాయక్ కు ఘన స్వాగతం పలికిన ప్రజలు

మహబూబాబాద్ డిసెంబర్ 07మేజర్ న్యూస్ (సూర్య) గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమౌతుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, డిసిసి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉమా అన్నారు.ఆదివారం స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో పల్లెలు అభివృద్ధి జరగలేదని కేవలం గత నాయకుల జేబులు నింపుకున్నారు కానీ అభివృద్ధి చేయలేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పే పార్టీ కాదని,కాంగ్రెస్ పార్టీ కేవలం చేతల





పార్టీ అని అన్నారు.నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధి చేసుకోవాలని కోరారు..సర్పంచ్ లను భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులను గెలిపించి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు.10 ఏళ్ల పాలనలో ఒక్క. రేషన్ కార్డు ఇయ్యకుండా, ఒక్కరికి అయిన సన్న బియ్యం బువ్వ పెట్టకుండా ఉన్న బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక విలువలు లేదని అన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రకాశ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తౌర్య తండాలో సర్పంచ్ అభ్యర్థి భూక్య ఉమ గెలుపు కోసం ఇంటింట ఎన్నికల ప్రచారం

### – ప్రతి ఇంటికి అందిన కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వివరణ
### – ఆదరించండి సేవ చేసి రుణం తీర్చుకుంటానని ప్రజలకు హామీ ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య ఉమ



కేసముద్రం,డిసెంబర్ 7, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, తౌర్య తండ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన భూక్య ఉమ గెలుపే ధ్యేయంగా తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం తండాలో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రతి ఇంటికి అందిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వివరిస్తూ భూక్య ఉమ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి భూక్య ఉమ మాట్లాడుతూ తౌర్య తండ గ్రామపంచాయతీ ప్రజలు ఆడబిడ్డగా నన్ను ఆదరించి ఆశీర్వదించా లని, ప్రజలకు సేవ చేసి రుణం తీర్చుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్య శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముడావత్ రెడ్య,మాజీ ఎంపీటీసీ గుగులోతు కిషన్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు భూక్య వీరన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య శ్రీధర్, మాలోత్ అశోక్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ వెంకన్న, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు ముడావత్ రామచంద్రు, మాలోత్ మంజ్య, జాటోత్ యాకు, చక్రు, రాకేష్, కుమార్,లాలు,మహేందర్,నెహ్రూ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి నా కర్తవ్యం

### – నిడిగొండ గ్రామ పంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ అబ్బాస్ మియా



జనగామ టౌన్ డిసెంబర్ 07మేజర్ న్యూస్ సూర్య జనగామ జిల్లాలో నిడిగొండ గ్రామాభివృద్ధి నా కర్తవ్యం అని గ్రామపంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి అబ్బాస్ మియా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ప్రజలతో మాట్లాడుతూ నిడిగొండ గ్రామ సర్పంచ్ గా అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరు అని కోరారు.



గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, ప్రధానంగా సిసి రోడ్లు త్రికోటేశ్వర ఆలయం డిజిటల్ లైబ్రరీ డ్రైనేజ్ సమస్యలు ఉన్నాయని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఓటుతో ఊరు రాత మార్చండి


- మనం వేసే ఓటు ఊరు అభివృద్ధికై వేయాలి
- ఊరు బాగు కోసం బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఏల సుందర్‌ను గెలిపిద్దాం
- రాష్ట్ర యువజన నాయకులు నీలారపు శ్రీపాల్ యాదవ్



దేవరుప్పుల డిసెంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య): మనం వేసే ఓటు ఐదేళ్లు అన్నం పెట్టేలా ఉండాలి కానీ ఒక్కరోజు బిర్యాని పెట్టేలాగా కాదని సేవ్ దేవరుప్పుల తరుపున రాష్ట్ర యువజన నాయకులు నీలారపు శ్రీపాల్ యాదవ్ అన్నారు. ఆదివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని భార్గవి గార్డెన్స్ లో స్థానిక సంస్థల ఎన్నికలను ఉద్దేశించి మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునే ప్రతి పౌరుడు ఊరు భవిష్యత్తు ప్రజల జీవితాలని పదిలంగా ఉంచడానికి జరిగే ధర్మ పోరాటంలో వినియోగించుకునే ఓటు హక్కు చాలా అమూల్యమైనదని సూచించారు. మనం వేసే ఓటు మన ఊరు అభివృద్ధికై వేయాలని మన ఊరు బాగుండాలంటే గ్రామ ప్రథమ పౌరుడు (సర్పంచ్) ముఖ్యమని మందిని ముంచే వాడు కాకుండా మంచి చేసే వాడిని ఎన్నుకోవాలని ఊరు మీద పడి బతికేటోడు కాకుండా ఊరు బాగు చేసేవాళ్ళను ఎన్నుకోవాలని అన్నారు. ఏల సుందర్ చదువుకున్న జ్ఞానవంతుడు నేర్పరి స్వయంకృషితో ఎదిగిన ఆదర్శవంతుడు ఏ పదవి లేనప్పుడే మన ఊరికి ఎన్నో సేవలు చేశాడు. ఏల సుందర్ నమ్మకమైన వ్యక్తి మన ఊరు ప్రథమ పౌరుడిగా ఒక్క అవకాశం ఇచ్చి చూద్దామని అన్నారు. ఈ మధ్యలో ఎలక్షన్ల టైంలో అక్రమంగా వచ్చిన డబ్బు కొంత మంది నొక్కి వాటిని ఖర్చు పెట్టుకుంటూ పదవి పొందాలని తాపత్రయ పడుతున్నారు. అటువంటి వ్యక్తులకు అవకాశం ఇస్తే ఊరు ఆగం చేస్తారని అన్నారు. మీ ఒక్క ఓటు విలువ.. మీ కుటుంబం ఐదేళ్ల భవిష్యత్తుతో సమానం. మీ ఓటుని అమ్ముకుంటే.. ఊరి భవిష్యత్తుని మీరే అమ్మేసినట్లవుతుంది. పంచాయతీ ఎన్నికలు కేవలం పదవుల కోసం జరిగే యుద్ధాలు కావు. అవి.. ఊరి భవిష్యత్తుని, ప్రజల జీవితాలని పదిలంగా ఉంచడానికి జరిగే ధర్మపోరాటమని అన్నారు. మీ ఓటు.. లూటీ చేసేవారిపై లాఠీ లేపేలా ఉండాలన్నారు. ప్రజల కోసం సేవ చేసే వారికే సర్పంచ్ సమరంలో అవకాశం ఇవ్వండి. కులం, బలం, వ్యక్తిగత విద్వేషాలను పక్కన పెట్టి.. కేవలం గ్రామాభివృద్ధి ఏకైక ఎజెండానే ముఖ్యమని ఆలోచించండి. ఊరు స్వరూపాన్ని మార్చే శక్తి మీ చేతిలోనే ఉంది. మీ ఓటుతో.. ఊరు రాతను మార్చుకోండి. డబ్బు ఎర వేసేవారి మైండ్ బ్లాంక్ అయ్యేలా తీర్పు ఇవ్వండి. బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఏల సుందర్ ను గెలిపించి సరికొత్త చరిత్రకు నాంది పలకాలని నీలారపు శ్రీపాల్ యాదవ్ కోరుతున్నానని అన్నారు. వారి వెంట కాసాని ఎర్రయ్య నీలారపు వేణు పలుసం నరసింహులు ఉన్నారు.

# ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప

- కేసముద్రం శ్రీధర్మశాస్తనే శరణం అయ్యప్ప
- శోభాయమానంగా అయ్యప్ప స్వామి నగర సంకీర్తన
- మంగళహారతులతో ఘన స్వాగతం పలికిన మహిళలు
- దేవాలయ ప్రధాన తాంత్రి వర్యులు బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ పొట్టి దివ్య హస్తములచే వైభవంగా అయ్యప్ప స్వామి పంబారట్టు,కేసముద్రం విలేజ్ చెరువులో జలక్రీడ
- అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన కేసముద్రం





కేసముద్రం ,డిసెంబర్ 7, మేజర్ న్యూస్ (సూర్య): ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప.. అంటూ అయ్యప్ప నామస్మరణతో కేసముద్రం మార్మోగింది. ఆదివారం కేసముద్రం మండల కేంద్రం అయ్యప్ప మాలదారులు,భక్తులతో సందడిగా మారి పండుగ వాతావరణం నెల కొంది. మండలపూజ ఉత్సవాల లో భాగంగా తొలుత దేవాలయ గర్భగుడి నుండి ఉత్సవ విగ్రహాన్ని ఏకశిలా పదినిమిట్టాంబడి నుండి తీసుకువచ్చి ఊరేగింపు రథంపై ప్రతిష్టించారు. ఈ వేడుకలలో భాగంగా పంబారట్టు జల క్రీడ కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ విలేజ్ దర్గా చెరువులో కన్నుల పండువగా జరిగింది. జల క్రీడలో భాగంగా అయ్యప్ప స్వామికి పసుపుతో కేరళ రాష్ట్రంలోని శబరిమలై సన్నిధానం సమీపంలోని పంబనదిలో ఏ విధంగా జరుగుతుందో అదే రీతిలో కేసముద్రం శ్రీధర్మశాస్త అయ్యప్ప దేవాలయ ప్రధాన ప్రధాన తాంత్రి వర్యులు బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ పొట్టి దివ్య హస్తములతో అభిషేకాలు, జలక్రీడ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఉదయం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములు, భక్తులు గర్భగుడి నుండి అయ్యప్ప ఉత్సవ విగ్రహాన్ని అలంకరించిన రథం పై స్వామిని ప్రతిష్టించి, మహిళల కోలాటం ,మాలాదారులు నృత్యాలతో అయ్యప్ప స్వామి గుడి నుండి కేసముద్రం విలేజ్ చెరువు వద్దకు నగర సంకీర్తన వైభవోపేతంగా జరిగింది. కాగా కేసముద్రం మాజీ జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సేవా సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పొలేపల్లి యాకూ బ్ రెడ్డి ,కోశాధికారి బోగోజు నాగేశ్వర చారి, సీనియర్ గురు స్వాములు పెరుమాండ్ల ఎల్లా గౌడ్, సంపత్, బండారు విజేందర్ తోపాటు పలువురు గురుస్వాములు,అయ్యప్ప మాల దారులు, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అభివృద్ధి సంకల్పంతో సర్పంచ్ బరిలో రేణికుంట్ల సంగీత

## - లేడీ పర్సు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి



భీమదేవరపల్లి, డిసెంబర్ 07(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామ సర్పంచ్ పదవికి జనరల్ మహిళా కోటాలో పోటీ చేస్తున్న రేణికుంట్ల సంగీత ప్రచారానికి కొత్త ఊపు తీసుకొచ్చారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో సర్పంచ్ బరిలోకి దిగిన తాను ప్రజల ఆశీస్సులు కోరుకుంటున్నట్లు సంగీత తెలిపారు. గ్రామాభివృద్ధికి పారదర్శక పాలన, నిష్పాక్షిక నిర్ణయాలు అత్యంత కీలకమని, ఆ దిశగా చేయదలచిన కార్యక్రమాలను ఇప్పటికే ప్రజల ముందుంచానని ఆమె పేర్కొన్నారు. గ్రామస్తులు అంగీకారం తెలిపితే ముత్తారం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్ పదవి సేవకే పరిమితమని, అధికారం లేదా స్వార్థానికి తాను పోటీ పడడం లేదని స్పష్టం చేశారు. ఓటర్లు రాజ్యాంగ బద్ధంగా, స్వేచ్ఛగా లేడీ పర్సు గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. ముత్తారాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించేందుకు ప్రజల మద్దతు కీలకమని, పోటీపై గ్రామంలోని ఉద్యోగులు, చదువుకున్న వర్గాలు, యువతరం హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. పారదర్శక రాజకీయాలకు ఇది నాంది కావొచ్చని, ముత్తారం చరిత్రలో ఇంత పెద్ద అభ్యుదయవాద మార్పు మొదటిసారి కనిపిస్తున్నదని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# గ్రామాభివృద్ధి నా లక్ష్యం

## - మరిగడి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కర్రె కనకయ్య



జనగామ,టౌన్ డిసెంబర్ 07మేజర్ న్యూస్ సూర్య జనగామ జిల్లాలో మరిగడి గ్రామాభివృద్ధి నా లక్ష్యం అని గ్రామపంచాయతీ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కనకయ్య అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పరచుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిగడి గ్రామ సర్పంచ్ గా కత్తెర గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరు అని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు. వృద్ధుల కోసం, యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానని అన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



జనగామ టౌన్ డిసెంబర్ 7మేజర్ న్యూస్ సూర్య : జనగామ పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర) పాఠశాలలో అంగరంగా వైభవంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం సిల్వర్ జూబ్లీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తాము (టీచర్స్) చదువు నేర్పిన పిల్లలు ఉన్నత స్థాయిలో ఉన్నందున సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు తెలియచేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్ యాదవరెడ్డి వరూధిని అరుంధతి జగదీశ్వరాచారి పూర్వ విద్యర్థులు సుధాకర్ రవీందర్ గోపి విజయ్ శంషుద్దిన్ మొదలైనవారు పాల్గొన్నారు

# వంగర అభివృద్ధి కోసం 25 హామీలు

## - బ్యాట్ గుర్తుకు మద్దతు కోరుతున్న గిన్నారపు విజయ కుమారస్వామి

భీమదేవరపల్లి, డిసెంబర్ 07 (మేజర్ న్యూస్ సూర్య): గ్రామపంచాయతీ ఎన్నికల వేళ వంగరలో సర్పంచ్ అభ్యర్థి గిన్నారపు విజయ కుమారస్వామి ప్రచారం చురుగ్గా సాగుతోంది. అభ్యర్థి ప్రకటించిన 25 పాయింట్ల అభివృద్ధి హామీలు గ్రామ ప్రజల్లో చర్చనీయాంశమయ్యాయి. మౌళిక వసతుల నుంచి సామాజిక భద్రత, యువత,మహిళా అభ్యున్నతి వరకు విస్తరించిన ఆయన ప్రతిపాదనలు గ్రామ భవిష్యత్ దిశపై దృష్టి సారించడాన్ని సూచిస్తున్నాయి. గ్రామ బస్టాండ్ ప్రాంతంలో కాంప్లెక్స్, మినీ ఫంక్షన్ హాల్ వంటి సౌకర్యాల ఏర్పాటు వంగరలో వాణిజ్య, సామాజిక కార్యకలాపాలకు ఊతమివ్వగలవని ప్రజాభిప్రాయం. అంబులెన్స్ సేవ, వాటర్ ప్లాంట్, సీసీ కెమెరాలు, రహదారి, డ్రైనేజీ అభివృద్ధి వంటి హామీలు గ్రామస్థుల మూల అవసరాలపై కేంద్రీకృతమై ఉండటం ప్రత్యేకతగా కనిపిస్తోంది. ప్రతి పౌరుడికి రూ. 2 లక్షల ప్రమాద భీమా స్వంత నిధులతో అందించాలన్న వాగ్దానం ఓటర్ల దృష్టిని ఆకర్షిస్తోంది. గ్రామ సమస్యల కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు, జనసేవ దృక్పథానికి నిదర్శనమని గ్రామస్తులు అభిప్రాయ పడుతున్నారు. యువతకు ఉద్యోగ అవకాశాల కోసం ఫుడ్ ప్రాసెసింగ్ రంగంపై ఫోకస్ చేయడం, గ్రంథాలయం, క్రీడా సముదాయాల ఏర్పాటు వంటి అంశాలు ఎన్నికల ప్రచారానికి కొత్త ఊపు తెచ్చాయి. ఆలయాల పునరుద్ధరణ, పాఠశాలల సుందరీకరణ, మహిళా సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానన్న హామీలు వివిధ వర్గాల మద్దతు కూడగట్టడంలో కీలకం అవుతాయని స్థానికులు అంటున్నారు. వంగర గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో నిలబెట్టే సమగ్ర ప్రణాళికతో గిన్నారపు విజయ కుమారస్వామి ముందుకు రావడం, గ్రామ రాజకీయాల్లో కొత్త దిశకు నాంది పలుకుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.



ఈ సందర్భంగా బ్యాట్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని విజయ కుమారస్వామి ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

## రెండో వార్డ్ మెంబర్‌గా ఏదునూరి ప్రదీప్ ఏకగ్రీవం



జనగామ టౌన్ డిసెంబర్ 7మేజర్ న్యూస్ సూర్య : జనగామ మండలం ఎల్లంల గ్రామంలో గ్రామపంచాయతీ ఎలక్షన్లో రెండో వార్డ్ మెంబర్ గా ఏదునూరి ప్రదీప్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అతి చిన్న వయసులో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన ప్రదీప్ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు రెండో వార్డ్ సభ్యులు మరియు మా బాబాయ్ ఏదునూరి తిరుమలేష్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను నా వార్డులోని ఏ సమస్యనైనా పరిష్కరించడానికి ముందు వరుసలో ఉంటానని తెలుపుతున్నాను గ్రామం అభివృద్ధి కొరకు అనుక్షణం పాటుపడుతాన ని ఈ అవకాశం కల్పించినందుకు గ్రామంలో ఉన్న పెద్దలందరికీ మరోసారి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను

## గ్రామస్తులు అవకాశం ఇస్తే ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతా

### - కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి దామోదర్ రెడ్డి
### - ఉంగరం గుర్తుకు ఓటువేసి అభివృద్ధిని ప్రోత్సహించండి



నెల్లికుదురు డిసెంబర్ 7 మేజర్ న్యూస్(సూర్య) ఎన్నికల ప్రచారం పోటాపోటీగా సాగుతున్న నేపథ్యంలో మండలంలోని రాజులకొత్తపెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచినసర్పంచ్ అభ్యర్థి కొండదామోదర్ రెడ్డి ఆదివారం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లికాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని వివరిస్తూప్రచారం కొనసాగించారు.తనకు వచ్చిన ఉంగరం గుర్తుకు గ్రామస్తుల అమూల్యమైన ఓటును వేసిజరగబోయే అభివృద్ధిని ప్రోత్సహించాలని కోరారు. వారి వెంట కాంగ్రెస్ శ్రేణులు గోవర్ధన్ రెడ్డి, డేగల వెంకన్న, తూల్ల ప్రణయ్,వెంకన్న, రామ్మూర్తి, తిరుపతాచారి, గ్రామస్తులు ఉన్నారు

## రంగాపురం గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



నల్లబెల్లి డిసెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య : రంగాపురం గ్రామ ప్రజల ఆశీస్సులతో అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను నన్ను దీవించి నా గుర్తు బ్యాటుకు ఓటు వేసి గెలిపించగలరని వేడుకుంటున్నాను. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి గారి సహాయ సహకారంతో మన గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాను. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. నేను అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సర్పంచ్ గా పోటీ చేస్తున్నాను. గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ అధికారుల సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తాను. ప్రభుత్వం మరియు శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి గారి సహకారంతో గ్రామంలో రామాలయం గుడి నిర్మాణానికి కృషి చేస్తాను.గ్రామంలో సైడ్ కాలువలు మరియు సిసి రోడ్లు నిర్మాణాన్ని పూర్తి చేస్తాను.నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మాణం చేపడతాం. విద్యార్థులకు అధునాతల విద్య కొరకు గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తాను. గ్రామంలోని మహిళా సంఘం గ్రూప్ సభ్యురాలు అందరికీ వడ్డీలేని రుణాలను ఇప్పించే ప్రయత్నం చేస్తానులిమహిళా బిల్డింగ్ కోసం ఎమ్మెల్యే నుంచి నిధులు తెప్పిస్తా. మన గ్రామానికి స్వర్గ రథం ఏర్పాటు చేస్తాము. ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజల సహకారంతో మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి స్థలాన్ని ఏర్పాటు చేపిస్తాం. గ్రామంలో ప్రతి ముఖ్యమైన కూడలిలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు ఇల్లు లేని నిరుపేదలందరికీ ఎమ్మెల్యే గారి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం. రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి మంజూరు చేపిస్తాం. అర్హత కలిగిన నిరుపేదలకు అంథోదయ కార్డులు ఇప్పిస్తాము. అభివృద్ధి అధికార పార్టీతోనే సాధ్యం ప్రజలందరికీ ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలన్నీటిని రాజకీయాలకతీతంగా మాధవ రెడ్డి గారి సహకారంతో ప్రతి ఒక్కరికి అందిస్తాం. కావున అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నన్ను మరియు వార్డు సభ్యుల లిఅభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించగలరని వేడుకుంటున్నాను. బ్యాటు గుర్తుకే మన ఓటు మీ. బండారి రాజమణి రమేష్ రంగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుల పై సస్పెన్షన్ వేటు..

### - పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తే చర్యలు తప్పవు
### - గ్రామ పార్టీ అధ్యకుడు వీరస్వామి



చెన్నారావుపేట డిసెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగ పని చేస్తే ఎంతటి వారికైనా సస్పెన్షన్ వేటు తప్పదని గ్రామ పార్టీ అధ్యక్షుడు ననుమాస వీరస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్వాల శ్రీనివాస్ అన్నారు. మండల పార్టీ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలోని పాత ముగ్ధపురం గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల అత్యవసర సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి సత్యం, నను మాస కుమారస్వామి పై పార్టీ సస్పెన్షన్ వేటు వేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ సీనియర్. నాయకులమని చెప్పుకుంటూ గ్రామంలో చేలా మని అవుతున్న ఇద్దరు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్య పెద్ది సుదర్శన్ కి అమ్ముడు పోయారని ఆరోపించారు.స్థానిక పంచాయతీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ నాయకులు కావాలనే కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అవి ప్రజలు నమ్మవద్దని తెలిపారు.పంచాయతీ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ అభ్యర్థికి మద్దతు పలికిన నేపథ్యంలో బండారి సత్యం ,ననుమాస కుమారస్వామి కి నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ ఎలాంటి సంబంధం లేదని అన్నారు.గ్రామంలో పార్టీ పోటీ చేస్తుందని ,బీ ఆరే ఏస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోలేపల్లి భిక్షపతి, ననుమాస కర్ణాకర్,శంకేసి రంజిత్ ,మంచిక బంటీ,డోనికల భార్గవ్,మదాసీ రమేష్, కట్టూరి లక్ష్మణ చారి,ఆలువాల స్వామి, బోత్త ,జన్నురమేశ్ ,సంపత్,మాదాశి రమేష్, హెూలీ తదితరులు పాల్గొన్నారు.

## గుగూలోతు స్వరూప వెంకన్న ప్రచారానికి సానుకూల స్పందన

### - బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
### - బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి స్వరూప



నెల్లికుదురు డిసెంబర్7 మేజర్ న్యూస్(సూర్య) గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో మండలంలోని నల్లగుట్ట తండా బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా గుగులోతు స్వరూప వెంకన్నచేస్తున్న ఎన్నికల ప్రచారానికి తండవాసుల నుండి సానుకూల స్పందన కనబడుతోంది.ఆదివారం ప్రచారంలో భాగంగా స్వరూప మాట్లాడుతూగత పదిఏల్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడుఏ ఒక్కరు ఇబ్బంది ఎదుర్కోలేదని,సంక్షేమపథకాలతో, అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా పేరు పొందిందని అన్నారు.తిరిగి మార్పు కోసం అని కాంగ్రెస్ రాగానే బంగారు తెలంగాణలో ప్రతి ఒక్కరు కష్టాలు ఎదుర్కొంటున్నారని,బిఆర్ఎస్ బలాన్ని మరోసారి చాటాలని అన్నారు.తన బ్యాట్ గుర్తుకు తండవాసుల అమూల్యమైన ఓటు వేసిఅత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో భారీ చేరికలు

## - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి





చెన్నారావుపేట డిసెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండలం తిమ్మరాయన్ పాడు గ్రామం శాంతినగర్ కు చెందిన బి ఆర్ఎస్ పార్టీకి చెందిన 30 కుటుంబాలు ఆదివారం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి జయరాజ్ ఆధ్వర్యంలో. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది . వీరిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల వరకు గృహాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇవే కాకుండా మరెన్నో సంక్షేమ పథకాలు వాటితో పాటు. అభివృద్ధి లక్ష్యంగా సాగుతున్న కాంగ్రెస్ పార్టీ ని చూసి ఆకర్షితులై బి ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని.. ఈ నెల 17న జరిగే లోకల్ బాడీ ఎలక్షన్ ల లో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్, వార్డ్ మెంబర్ సభ్యులను 100% గెలిపించు కోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఏటుకూరి బాలజోజి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, సర్పంచ్ అభ్యర్థి సేవ్య, మాజీ ఉపసర్పంచ్ అర్లయ్య,నాగోత్జోజి,రఫెల్,విజయ్ పాల్గొన్నారు..

# రాష్ట్రస్థాయికి ఎంపిక అయిన స్వచ్ఛ విద్యాలయ పాఠశాలలను అభినందించిన ఎం.ఈ. ఓ



చెన్నారావుపేట డిసెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య : జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకటించిన స్టేట్ లెవల్ కు ఎంపిక అయిన స్వచ్ఛ విద్యాలయ పాఠశాలలు 8 ఉండగా.అందులో చెన్నా రావుపేట మండలం నుండి 2 పాఠశాలలు అమృతండా ప్రాథమిక పాఠశాల మరియు కేజీవివి పాఠశాలలు స్టేట్ లెవల్ కు ఎంపిక వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల



ప్రధానోపాధ్యాయులు బానోతు వెంకన్న,మెట్టు పల్లి జ్యోతిలను ఎం.ఈ. ఓ. బైరి సరళ అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ స్వచ్ఛ విద్యాలయ అనేది భారత ప్రభుత్వం చేపట్టిన ఒకే ఒక కార్యక్రమం.దీని ముఖ్య ఉద్దేశ్యం దేశం లోని అన్ని పాఠశాలలో పరిశుభ్రత,మంచి పారిశుద్ధ్య సౌకర్యాలు,మరుగుదొడ్లు,స్వచ్ఛమైన త్రాగునీరు,చేతులు కడుక్కోవడం నకు ఏర్పాటు చేసిన సింకులు.తద్వారా ఆరోగ్యకరమైన,పరిశుభ్రమైన వాతావరణం ను సృష్టించి విద్యార్థులలో పరిశుభ్రమైన అలవాట్లను పెంపొందించడం ఇది స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగంఅన్నారు.దీనిలో భాగంగా గా పాఠశాలలకు రేటింగ్ ఇచ్చి ప్రోత్సాహకాలను అందిస్తున్నారు.ఈ కార్యక్రమం పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు మరియు సమాజం ను పరిశుభ్రత లో భాగస్వామ్యులను చేస్తుందిని. స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమం దేశ వ్యాప్తంగా ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు దోహద పడుతుందన్నారు.

# ప్రధాని మోదీ చేస్తున్న కృషితో గ్రామ స్వరాజ్యాన్ని ఏర్పరచుకుందాం

## - బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు
## - కత్తెర గుర్తుకు మీఅమూల్యమైన ఓటు వేసి గెలిపించండి



నెల్లికుదురు డిసెంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధితో గ్రామ స్వరాజ్యానికి సాధించుకుందామని బిజెపిజిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు అన్నారు.గ్రామ పంచాయతీఎన్నికలలో భాగంగా నైనాల గ్రామంలోబిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తోట రేణుక సురేష్ చేపట్టిన ఇంటింటి ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.ఆదివారం చేపట్టిన ప్రచారానికి మద్దతుగా జిల్లా అధ్యక్షులు ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు నేరుగా నిధులు ఇస్తున్నది కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఉపాధి హామీ, స్వచ్ఛ భారత్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వంటి పథకాల ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని,గ్రామాల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉన్న పార్టీ బిజెపి మాత్రమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వివరిస్తూ మన ఊరి అభివృద్ధి కోసం, నిధుల సద్వినియోగం కోసం కత్తెరగుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తోట రమేష్, పెరుమాండ్ల శివసాయిగౌడ్,సట్ల సతీష్, ముస్తఫా, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



చెన్నారావుపేట డిసెంబర్ 7మేజర్ న్యూస్ సూర్య మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండలం ఉమ్మడి పాపయ్య పేట ధర్మ తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భూక్య బాలు సతీమణి మరణించగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భూక్య మంగమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జిల్లా కార్యదర్శి మాజీ ఎంపిపి గ్రామ అధ్యక్షుడు, మండల నాయకులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు,సర్పంచ్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నికల నిర్వహణపై శిక్షణ



భీమదేవరపల్లి, డిసెంబర్ 07(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ రైతు వేదికలో ఆదివారం గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 220 మంది ఎన్నికల అధికారులకు శిక్షకులు బ్రహ్మాచారి, రవీందర్ రెడ్డి, శివకుమార్ ఎన్నికల విధానాలు, పోలింగ్ సామగ్రి వినియోగం, పోలింగ్ రోజు అనుసరించాల్సిన చర్యలు వివరించారు. పోలింగ్ ముగిసిన వెంటనే కౌంటింగ్ నిర్వహణపై స్పష్టతనిచ్చారు. ఏ విధమైన తప్పులు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, ఎంపీఓ నాగరాజు, ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ టౌన్ కమిటీ ఎన్నిక

## - టౌన్ అధ్యక్షుడిగా సుద్దోజు నరసింహచారి



బచ్చన్నపేట డిసెంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య) : విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు దిగోదు నరసింహ చారి ఆదేశాల మేరకు విశ్వబ్రాహ్మణ జిల్లా ఉపాధ్యక్షులు కోడూరి మహాత్మ చారి ఆధ్వర్యంలో బచ్చన్నపేట టౌన్ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. టౌన్ అధ్యక్షుడిగా సుద్దోజు నరసింహచారి, ఉపాధ్యక్షులుగా మహంకాళి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కోడూరి వెంకటేశ్వర్లు కోశాధికారిగా కోడూరి కార్తీక్ ,గౌరవ అధ్యక్షులుగా కోడూరి రాములు ,కోడూరి వెంకట చారి, మహంకాళి వెంకటయ్య, కోడూరు సిద్ధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులకు ఉపాధ్యక్షులు మండల కమిటీ సభ్యులకు సంఘం నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . సంఘం సభ్యుల అభివృద్ధికి తాము కృషి చేస్తామని ఎవరికీ ఆపద వచ్చినా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరి ప్రశాంత్, మహంకాళి ఉపేందర్ ,మహంకాళి యాదగిరి,మేడోజు శ్రీనివాస్, గడ్డోజు మల్లేశం, గొల్లపల్లి ఉపేందర్, మహంకాళి ఉపేందర్, తంగళ్ళపల్లి రమేష్, మడిపోజు వెంకటేశ్వర్లు ,మడిపోజు ఆంజనేయులు, కోడూరి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాలకు అతీతంగా బీసీలు ఐక్యం కావాలి

- బీసీల ఓట్లతో గద్దెనెక్కుతున్న అగ్రవర్ణాలు
- ముల్కనూర్‌లో ధర్నా శ్రీనివాస్ గెలుపు ఖాయం



భీమదేవరపల్లి, డిసెంబర్ 07(మేజర్ న్యూస్ సూర్య): రాజకీయాలకు అతీతంగా బీసీ సమాజం ఏకతాటిపైకి వచ్చి, తమ హక్కుల సాధన కోసం పోరాటాన్ని మరింత ముమ్మరం చేయాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం ముల్కనూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ధర్నా శ్రీనివాస్‌కు మద్దతు తెలుపుతూ జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా 42 శాతం రిజర్వేషన్ల కోసం ప్రాణత్యాగం చేసిన సాయి ఈశ్వరచారికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వేణుగోపాల్ మాట్లాడుతూ.. బీసీలు ఇకపై ఓటు బ్యాంకులుగా కాకుండా నాయకులుగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంట్‌తో సహా అన్ని రాజకీయ స్థాయిల్లో ప్రాతినిధ్యం పెంపుకై బీసీ ఐక్యత కీలకమని పునరుద్ఘాటించారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించడం ద్వారానే తమ బలం తెలియజేయగలమని పేర్కొన్నారు. అనంతరం కూరపాటి రమేష్ మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని విమర్శించారు. సర్పంచ్ రిజర్వేషన్లలో కూడా బీసీలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. బీసీ రాజ్యాధికారం రావాలని పిలుపునిచ్చారు. బీసీ ముద్దుబిడ్డ ముల్కనూర్ సర్పంచ్ అభ్యర్థి ధర్నా శ్రీనివాస్‌కు మద్దతు తెలుపుతూ, గ్రామంలోని బీసీ ఓటర్లు కత్తెర గుర్తుకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మల్లయ్య, బీసీ సంఘం హనుమకొండ అధ్యక్షులు అశోక్, మాజీ జెడ్పీటీసీ వంగ రవీందర్, మాజీ ఎంపీపీ సంగ సంపత్, మాజీ ఎంపీటీసీ అప్పని పద్మ బిక్షపతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్, నాయకులు నవాబ్ పాషా, ఎల్తూరి ప్రభాకర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## కరాటే లో రాణించిన బేతంచర్ల గిరిజన పాఠశాల విద్యార్థులు



గూడూరు డిసెంబర్ 7 మేజర్ న్యూస్( సూర్య): మండలంలోని బేతంచర్ల గిరిజన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆదివారం రోజు ఖమ్మం లో జరిగిన సుమన్ సూటోకన్ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ ఆధ్వర్యంలో జరిగిన టోర్నమెంట్లో పాల్గొని ఐదు బంగారు పతకాలు రెండు కాంస్య పథకాలు రెండు రజిత పథకాలు సాధించారని ఈ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సినీ హీరో డాక్టర్ సుమన్ బ్లాక్ బెల్ట్ 8 డాన్ విద్యార్థులను అభినందించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముయ్య బోయిన వెంకన్న అన్నారు ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ జల్లెల శ్రీనివాసరావు మాస్టర్ సంజీవ పాల్గొన్నారు.

## పాలకుడిలా కాదు మీ ఇంటి సేవకుడిలా పనిచేస్తా

- ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
- బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి శేఖర్ నాయక్





నెల్లికుదురు డిసెంబర్7 మేజర్ న్యూస్(సూర్య) గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో మండలంలోని జామతండాబిఆర్ఎస్ సర్పంచ్‌అభ్యర్థిగా గుగులోతు శేఖర్ నాయక్ చేస్తున్న ఎన్నికల ప్రచారానికి తండవాసుల నుండి సానుకూలంగా స్పందిస్తున్నారు. ఆదివారం ప్రచారంలో భాగంగా శేఖర్ నాయక్ మాట్లాడుతూ గత పది ఏల్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమపథకాలతో, అభివృద్ధితో తెలంగాణరాష్ట్రం అభివృద్ధి దిశలో సాగిందని అన్నారు.తిరిగి మార్పు కోసం అని కాంగ్రెస్ రాగానే బంగారు తెలంగాణలో ప్రతి ఒక్కరు కష్టాలు ఎదుర్కొంటున్నారని,బిఆర్ఎస్ బలాన్ని మరోసారి చాటాలని అన్నారు. తనఉంగరం గుర్తుకు తండవాసుల అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## మీ బిడ్డనై వస్తున్నా... ఆశీర్వదించండి.. గెలిపించండి

- నాతల్లి నాకు జర్మనిస్తే.. కంబాలపల్లి గడ్డ రాజకీయ జన్మనిచ్చింది
- ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా
- మీ ఓటు..కంబాలపల్లి ప్రగతికి మొదటి మెట్టు



మహబూబాబాద్ డిసెంబర్ 07మేజర్ న్యూస్ (సూర్య): కంబాలపల్లి గ్రామ అభివృద్ధి కోసం, గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ బిడ్డనై వస్తున్నా.. ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కంబాలపల్లి స్వతంత్ర అభ్యర్థి బాతుక స్వర్ణలత అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని వివిధ కాలనీలలో ఇంటింటికి వెళ్లి ప్రతి ఆడపడుచుకు బొటు పెట్టి స్వతంత్ర అభ్యర్థిగా తనక కేటాయించిన ఫుడ్ బాల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. నాకు నా తల్లి జన్మనిస్తే కంబాలపల్లి గ్రామం రాజకీయ జన్మనిచ్చిందని ఈ గ్రామ ప్రజలు తనను సర్పంచ్ గా గెలిపిస్తే జిల్లాలోనే కంబాలపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత నాదేనన్నారు. ఎక్కడ గ్రామ ప్రజలకు తలవంపులు తేకుండా మీరందరూ గర్వపడేలా పనిచేస్తానని అన్నారు. నిత్యం మీకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరిస్తానని అన్నారు.మీ అమూల్యమైన ఓటు కంబాలపల్లి ప్రగతికి మొదటి మెట్టు కావాలని ఆకాంక్షించారు.అందుకే మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే ఆఖరి శ్వాస వరకు గ్రామాభివృద్ధి కోసం పనిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,నరసింహ చారి, నగేష్, మహిళలు పాల్గొన్నారు.





## బేర సారాలతో బుజ్జగింపులు



ఆత్మకూరు డిసెంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య): ఆదివారం ఆత్మకూరు మండల పరిధిలో పలు గ్రామా లలో మూడవ దశలో ఎన్నికలు జరిగే గ్రామాలలో నామినేషన్ ప్రక్రియ పూర్తవడంతో బరిలో ఉండే అభ్యర్థులు తేలిపోయింది. ఉప సంహరణ 9వ తారీకు మంగళవారం వరకు గడువు ఉండడంతో ఒక్క పార్టీ నుండి ఒక్కరే పోటీ చేసే విధంగా అభ్యర్థులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అధికార పార్టీలో రెబల్స్ బెడద వెంటాడుతోంది. మూడో దశ ఒక్కో గ్రామంలో సర్పంచ్ పదవికి ఐదు నుంచి పది వరకు దరఖాస్తులు చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీలోనే కాదు బి ఆర్ ఎస్ పార్టీలో కూడా పోటీ తీవ్రత కనిపిస్తోంది. తమ ప్రత్యర్థుల సన్నిహితులు, ఆయా పార్టీ లీడర్ల ద్వారా బుజ్జగింపులు, బే రాసారాలకు దిగుతున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో తనకు సహకరిస్తే ఎంపిటిసి ఎన్నికల్లో సహకరిస్తానని ఒప్పందం చేసుకుంటున్నారు. సర్పంచి అభ్యర్థితో పాటు వార్డు మెంబర్స్ స్థానాలకు బరిలో నిలిచిన వారు కూడా ఇలాంటి వ్యూహాలే అనుసరిస్తున్నారు.

## గ్రామ అభివృద్ధి ప్రజాసేవే లక్ష్యం

- బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పూర్ణ చందర్
- ప్రచారంలో పాల్గొన్నా కొమురవెల్లి మాజీ చైర్మన్ సెవెల్లి సంపత్



లింగాలఘణపురం డిసెంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం మాణిక్యపురం గ్రామం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పూర్ణచందర్ ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలించాలని కొమురవెల్లి మాజీ చైర్మన్ సెవెల్లి సంపత్ ప్రచారంలో భాగంగా ర్యాలి నిర్వహించి ఓటర్ల ను ఉంగరం గుర్తుకు ఓటేయ్యాలని అభ్యర్థించడం జరిగింది. బిఆర్ఎస్ హయాంలో అభివృద్ధి పనులు ఓటర్లకు వివరిస్తూ వివిధ వర్గాల ప్రజలతో కాంగ్రెస్ మోసాలు ఓటర్లకు తెలియజేస్తూ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పూర్ణచందర్ ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వారితో పాటు బిఆర్ఎస్ కార్యకర్తలు,ప్రజలు, పాల్గొన్నారు.

## కొప్పూరులో గద్ద కుమారస్వామికి ప్రజాబలం



భీమదేవరపల్లి, డిసెంబర్ 07 (మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామ సర్పంచ్ బరిలో గద్ద కుమారస్వామి ప్రచారం ఊపందుకుంది. గ్రామ సమస్యలపై అవగాహన, రాజకీయ అనుభవం కలిగిన నేతగా ఆయనను గ్రామస్తులు స్వాగతిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో మమేకమవుతున్న కుమారస్వామి తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి వంటి ప్రాధాన్య అంశాల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. కుమారస్వామి పర్యటనలకు గ్రామస్తులు మంచి స్పందన ఇస్తుండగా, పెద్దలు, యువకులు, మహిళలు మద్దతు ప్రకటిస్తున్నారు. గ్రామంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను మార్చగల అభ్యర్థిగా ఆయన్ను చూసే వాతావరణం కనిపిస్తోంది. దీంతో కొప్పూరు రాజకీయాల్లో ఆయన గెలుపు అవకాశాలపై చర్చ జోరందుకుంది. పోలింగ్ సమీపిస్తున్న కొద్దీ ప్రచార వేడి మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు.

# నిజాయితీపరులను గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందుతుంది

- అవినీతిపరులు ఇచ్చే నోట్లు తీసుకొని ఓట్లు వేస్తే అభివృద్ధి శూన్యం
- రాష్ట్ర మాజీ సర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శి చిదిరాల సుధాకర్ రెడ్డి



ఆత్మకూరు డిసెంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య): ఓటర్లు స్థానిక సంస్థ ఎన్నికల్లో నిజాయితీపరులను గెలిపించుకుంటేనే గ్రామాలు ఆదర్శంగా అభివృద్ధి జరుగుతాయని అవినీతిపరులుచే నోట్లు తీసుకుని ఓట్లు వేస్తే అభివృద్ధి శూన్యమని రాష్ట్ర మాజీ సర్పంచ్ ల ఫోరం ప్రధాన కార్యదర్శి చిదిరాల సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూర్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆత్మకూర్ గ్రామ సర్పంచిగా పోటీ చేసి ఎన్నికల్లో గెలిచానని చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. ఆ తరువాత బీసీ రిజర్వుడు కావడంతో నేను చెప్పిన అభ్యర్థి వెల్దె సదానందం కు ఓట్లు వేసి ప్రజలు గెలిపించారని అందుకే ప్రభుత్వం నుంచి నిధులు వచ్చి అభివృద్ధి చేశామన్నారు. ఆత్మకూరు ప్రజలు అభివృద్ధిని కోరుకుంటారని అవినీతిపరులు ఎన్ని నోట్లు ఇచ్చినా కూడా ఓట్లు వేయరని చిథిరాల సుధాకర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని మరింత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా ఎక్కడ అభివృద్ధి జరగలేదన్నారు . కేవలం అవినీతి అక్రమాలు తప్ప ఆదర్శంగా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని ఆయన అన్నారు. సర్పంచి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి పునాదులు వేయాలన్నారు. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఆత్మకూరు మండల కేంద్రం ఎంతో అభివృద్ధి చెందవలసి ఉందని దానికి సమర్థుడైన నాయకుడు అవసరం అన్నారు. అసమర్థులను అందలం ఎక్కిస్తే అభివృద్ధి కుంటుపడుతుందని ఆత్మకూరు అభివృద్ధికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తో పాటు కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేసేందుకు చూస్తున్నారన్నారు. అందరూ ఐక్యంగా సమర్థుడైన నాయకునికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. వార్డ్ మెంబర్ లతోపాటు సర్పంచులను గెలిపించుకున్నప్పుడే ఆ గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని సుధాకర్ రెడ్డి అన్నారు

## సిరిపురం గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యం

- అభివృద్ధి ఎజెండాతో ప్రచారానికి ఊపు
- సిరిపురం సర్పంచి అభ్యర్థి బొమ్మెళ్ళ నాగులు
- కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించగలరు

లింగాలఘణపురం డిసెంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య) : సిరిపురం గ్రామ సర్పంచ్ పదవికి బొమ్మెళ్ళ నాగులు బరిలో దిగడంతో స్థానిక రాజకీయాలు కాసింత కదిలిపోయాయి. గ్రామ సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ప్రకటించిన ఆయన ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం ప్రారంభించడంతో గ్రామంలో చర్చలు జోరందుకున్నాయి. గ్రామంలో ఏళ్లుగా కొనసాగుతున్న అండర్ డ్రైనేజీ సమస్యలు, రహదారి పనులు, డ్రైనేజీ ఇబ్బందులు,బీట్ రోడ్డు







ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుని పనిచేస్తానని బొమ్మెళ్ళ నాగులు హామీ ఇస్తున్నారు. గ్రామ అభివృద్ధి పారదర్శక పాలనతోనే సాధ్యమని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేస్తున్నారు. యువత, మహిళల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టి సిరిపురం ను ఆదర్శ గ్రామంగా మార్చడం తన లక్ష్యమని ప్రచారంలో తెలియజేస్తున్నారు. మరోవైపు గ్రామంలో ఉన్న వర్గాలు, స్థానిక నేతలు ఎవరి వైపు మొగ్గు చూపుతారన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఎవరి నోట విన్నా బొమ్మెళ్ళ నాగులు గెలుపు మాటే వినిపిస్తోందని, ఆయన రంగ ప్రవేశం సర్పంచ్ ఎన్నికలకు కొత్త ఊపు తెచ్చిందని గ్రామస్తులు చెబుతున్నారు. మరియు యువకులకు అవకాశం కల్పిస్తే గ్రామం అభివృద్ధి చెందుతాయని అన్నారు. ర్యాలీలో పాల్గొన్న వారు మండల పార్టీ అధ్యక్షులు బసవగాని శ్రీనివాస్ గౌడ్, చౌదరపల్లి శేఖర్, గ్రామ బిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్‌లో వంగర విద్యార్థినుల ప్రతిభ



భీమదేవరపల్లి, డిసెంబర్ 07 (మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో భీమదేవరపల్లి మండలంలోని వంగర పివి రంగారావు బాలికల గురుకులం విద్యార్థినులు ప్రతిభ చాటారు. ఆదివారం ఎల్బీ స్టేడియంలో జరిగిన పోటీల్లో 9వ తరగతి విద్యార్థిని ఎం. శ్రీనిధి, 6వ తరగతికి చెందిన పి. లాస్య, బి. హరిణి కాంస్య పతకాలు సాధించి మెరిశారు. ఈ విజయంపై ప్రిన్సిపల్ అఫ్రీన్ సుల్తానా, పీఈటి కృష్ణవేణి విద్యార్థినులను అభినందించారు.

## సీఎం రేవంత్ రెడ్డికి గంగపుత్రుల పాలాభిషేకం



నర్సంపేట నవంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుంటి సంజీవ, మహిళా సంఘం అధ్యక్షురాలు గుంటి రమ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట లో జరిగిన భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ చేపలు పట్టే వృత్తి బెస్త వారిదేనానడం మా కులాన్ని అధికారికంగా ప్రకటించడం మా అందరికీ గర్వకారణం అన్నారు. ఎందుకంటే మా వృత్తిని మాకు కాకుండా చేస్తున్న ఇతర కులాల పోటీ నుంచి మా వృత్తిని గుర్తించడం మనకు సంతోషం అన్నారు.అనాదిగా చేపల వృత్తిపై ఆధారపడి బతుకుతున్న బెస్తలకు ఉపాధి అవకాశాలు లేక సరియైన చెరువులు లేక జీవన భృతి కష్టమవుతుందని ఇప్పటికైనా మేము మందరం కలిసి మా కులాన్ని మా వృత్తిని బ్రతికించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.తాత ముత్తాతల నుండి నియోజకవర్గంలోని ప్రతి చెరువులో మాకు సభ్యత్వం ఉండేదని ఈరోజుల్లో ఏ చెరువులో సభ్యత్వం లేకుండా ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మా కుల సభ్యులకు చెరువులలో సభ్యత్వం చేపలు అమ్ముకోవడానికి మార్కెట్ సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి సుదర్శన్,దుర్గ స్వామి, కేదారి, శ్రీనివాస్,సాంబయ్య, శ్రీనివాస్ మహిళా సంఘం సభ్యులు రేఖ,రజిత, శైలజ,సుజాత, మాధవి, నాగమణి, స్వరూప, లలిత, భారతమ్మ, అనురాధ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీటీసీ నుంచి సర్పంచిగా పోటీ



వెంకటాపూర్(రామప్ప) డిసెంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచిగా తాజా మాజీ జెడ్పీటీసి రుద్రమదేవి అశోక్ బరిలో నిలిచారు గతంలో నర్సాపూర్ సర్పంచిగా పనిచేసిన ఆమె అనంతరం జెడ్పీటీసిగా గొలుపొందారు. గ్రామాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేయాలని లక్ష్యంతో తిరిగి సర్పంచిగా పోటీ చేస్తున్నట్టు రుద్రమదేవి సందర్భంగా తెలిపారు.